శ్రీభార్గవీనాథ పరబ్రహ్మణేనమః.

శ్రీహరి చరణారవింద మకరంద బిందాస్వాద నిందిందిరాయమా
న మానసుండును కమ్మవంశపయః పారావార రాకాసు
ధాకరుండును నాగినేని కృష్ణమనాయని తనూభ
వుండు నగు వేంకటకవీంద్ర ప్రణీతంబైన

శ్రీభారతార్ణవలఘుబోధిని.

ఇది సరి చూ[illegible]

నెల్లూరు జిల్లా వంగోలు తాలూకాలోచేన [illegible]
గ్రామనివాసుండగు

మహారాజశ్రీ
గుడపూడి శ్రీరాముల నాయనింగారి ప్రోత్సాహముచే
వంగోలు పరమానందవిలాసినీ ముద్రాక్షరశాలయందు,
ముద్రించి ప్రచురింపంబడియె.

1896 సం॥ డిసంబరు.

దీనివెల ౪ అణాలు.

[illegible]

[illegible]

[illegible] ప్రతిరంజక

శ్రీ భారతార్ణవలఘుబోధిని

ఇది సరిచూచి

[illegible] సంగీత [illegible] అయ్యవార్లుం

గ్రామనివాసులగు

మహారాజశ్రీ

[illegible] రామయ్యగారి ప్రోత్సాహమున

[illegible] ముద్రాక్షరశాలయందు,

ముద్రించి ప్రచురింపఁబడెను.

1896 సం॥ డిసెంబరు.

శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు.

శ్రీ భారతార్ణవలఘుబోధిని.

ఆదిపంచకము ప్రారంభము.

——:o:——

హిందూస్థానిమెట్టు - తోహర.

శ్రీవనితాధవునమ్మనబ్రోల్పురశ్రీహరినిదలంచి - విధిమహా - దేవులస్మరియించి - హైమవతి - దేవినిమదినెంచి - నుతించి - భావమునన్ గణపతిగజాననునిభక్తిమీరపూజించి ॥ మధుసూదనుకోడలుగీర్వాణినిమదిలోపలనెంచి - వాల్మికుల - పదములుసేవించి - వ్యాసనుతి - ముదమునగావించి - ధరాస్థలి - ప్రథమాంధ్రకవీంద్రుడగునన్నయనుభావమునన్ గీర్తించి ॥ కమ్మకులపయోధిపూర్ణశశికృష్ణమ్మకుమారుడనూ- నాగినే - నిమ్మవంశజుడను - పదకవి - త్వమ్ముజేసినాను - భక్తవర - తమ్మికంటిదయ వేంకటకవియనిదనరువాడనేను ॥ పంచమవేదంబనబరగినయీభారతకథజూడ - మహాంబుధి - గాంచుటకెదివోడ - గానునే_ కుంచిసేయువాడ - పూర్వకృత - సంచితఫలమున్మంచిదనుచును రచించబూనినాడ ॥ శౌనకాదిమునీంద్రులు నైమిశకాననమునజేరి - పుణ్యకథ - వీనులవినగోరి - భారతవి - ధానంబేదారి దెల్పుమన - తానుగ్రశ్రవసుండనుసూతుడుతత్కథదెల్పెనుమీరి ॥ ధారుణి ధృతరాష్ట్రపాండువిదురులుధరణిపతులుగలరు - పాండుసుకు - మారులేవురలరు- ధృతరాష్ట్రకు - మారులునూరువురూ - వారలా - పారవారసమధీరులుహస్తిపట్నములోగలరూ ॥ క్షితిపతియగు ధృతరాష్ట్రకుమారులశతవితతయుగూడి - జలక్రీ - డతులితముగనాడి - పాండుసుతు - లతోచెతురతనాడి - వాయుసుతు - డతులశక్తితన్నులకానూర్వురుధృతరాష్ట్రినిసుతులోడి ॥ గాపాటుసుగనిదుర్యోధనుడతికోపవంతుడాయెన్-

పవనసుతు - యీపుమాపు సేయఁగ - నెట్టులని - తాపమెక్కువాయఁగ -
సుయోధను - తాపసహితులగుపాండవులనుగని - తాసహింపడా
యెఁగ ॥ మేతెరగునైనవీరలజంపిభూతలమ్మేలెదనూ - నేనువి - ఖ్యాతి
గాంతుధరను - భీమునిఁగ - ఘాతజేసెదాను - మనంబున - పాతకమనిద
లచనువీరలనేపాతిపెట్టెదాను ॥ క్రూరులువిషమిడియన్నముబెట్టినసా
రమంటదాయె - జీర్ణమై - మేరుధీరుడాయె - భీముడే - తీరుజావడా
యె - సుయోధను - డేరీతిగవీరలజంపెదనని యెక్కువహుచ్చరమాయె ॥
ద్రోణాచార్యులువారందరికిని బాణవిద్యజెప్పి - నామదిఁగ - బూనుయిష్ట
మొప్పి - తీర్చువా - రీనిజెప్పుడిప్పి - శూరులి - శ్రేణిలోనెవరనకౌరవుల
దివినిబూనరైరితలద్రిప్పి ॥ ఆమాటలువిని వాసవనందనుడతిశౌర్యము
తోను - గురువరనీ - ప్రేమదీర్చెదాను - చూడునా - సామర్థ్యముతో
ను - సురేంద్ర - స్తోమంబెమురేగినగెల్చెదననజూచిద్రోణుడిట్లనెనూ ॥
యోర్చిశౌర్యమునన్నాయభీష్టమునుదీర్చెవాడవురా - ద్రుపదునినే - దిర్చి
పట్టితేరా - శూరులనె - దీర్చెవాడవుగా - యర్జునా - నేర్చునునాపిలు
ద్యనెల్లనీకిచ్చెదగైకొనరా ॥ నరుడాద్రోణుని మాటలువినితానతిరయ
మునబోయెఁగ - ద్రుపదుడా - పురిలోనెదురాయెఁగ - ఫాల్గుణుడు సర
కుసేయడాయెఁగ - ద్రుపదునిం - గురుదక్షిణగాబట్టితెచ్చెతా గురునికో
రిక - చాయఁగ ॥ కకర్కసమునదుర్యోధనాదులొక లక్కయిల్లుగట్టి - పాం
డవుల - నక్కడుండవెట్టి - యింగలము - నొక్కరాత్రిబెట్టి - వారలను - చ
క్కసేయుమనిపురోచనుండనుటక్కరినక్కడబెట్టి ॥ వుల్లమునసుదుర్యో
ధనకృత్యంబెల్లతాసుదెలసి - విదురుని వల్లవీరుదెలసి - భీముడా యిల్లుగా
ల్చివేసి - సిదురలో - తల్లినన్నదమ్ములనుదీసుకొని - తర్లెనానగరుబాసి ॥
పదపడిచిక్కడపికిభీముడుతాగదలిపచ్చెనపుడూ - హిడింబా - సుదతి
గూడెనపుడు - హిడింబుని మదమణంచెనొకడు వడమిడి - కదనము
రొదపినికుంతికుమారులునిదురలేచిరపుడు - భూసురులుండేయేకచక్ర
పురవాసముగాపంచి - భిక్షప్రసాదముభక్షించి - బ్రాహ్మణుని ఘో
షనాలకించి భీముమద్ఘోషునిబకాసురునివధించి యాభూసురురక్షించి ॥
సుయోధనుడు పాంచాలరాట్తనయస్వయంవరమునోడి - రసపినియు-

రయంబునను క్రీడి వెళ్లి మత్స్యయంత్ర మెగనాడి - పాండుసుతు - లయింతి పెండ్లాడి - వచ్చిరా - పయోజముఖి హస్తియానదౌ్రపది వయారి నేవురుగూడి ॥ స్వస్తి ప్రమత్తై పాండుకుమారులు హస్తిపురము జేర - మహీసుర - యిష్టసఖుల జేరి - మురారి - నేస్తమునను మీరి - ధర్మగుణ - నిస్తంద్రులు వారేవురు నింద్రప్రస్థపురము జేరి ॥ విస్వచ్ఛుడు తా తీర్థయాత్ర జని ముగ్గ్వర పెండ్లాడి - సుభద్రా - జవ్వనితో గూడి - వచ్చి తా - నవ్వలహరిగూడి - యగ్నికా - కవ్వడి కాండవ దహనమిచ్చె పాకారిసురలపోగాడి ॥ జయప్రదుండగు విజయునకింద్రుడు నయంబునను వచ్చి - సంగరవి - జయుండవని మెచ్చి - దివ్యశర - చయంబులను యిచ్చి - బనుపగా - పయోజనాభుండర్జునుడింద్రప్రస్థపురము కేగొచ్చి ॥ అష్టైశ్వర్యంబులతో సుండినయపుడొక సభ దెచ్చి - మయుండు యు - ధిష్టరునకునిచ్చి - దీనిధర్మ్యష్టులు నివసించి - యుండగా - దుష్టులకీ సభ నిజమ దృశ్యమని స్పష్టముగా సూచించి ॥ మయుడిచ్చిన సభ జేరి నారదుని మాటలు తా వినియు - రాజసూ - యయాగంబువలయు - సకలభవ - చయము బాపవలయు బావయుగ - పయోజనాభుని బిలచి యాగమును బాగ సేయవలయు ॥ అనిక్రృష్ణుని బిలచియు ధర్మజుడపుడా యాగము సేయక - జరాసం - ధుని వధించుటాయెక - శిశుపా - లను వాడిట్లనియెక - ధర్మజుని - గనిధరసురలావనిపతులుండగయవివేకంబనియెక ॥ యాదవకృష్ణుని పూజించుట నీయవివేకముగాదా - విప్రతతి - నాదరించరాదా - మహాభూ - నాథులుండ లేదా - యుధిష్టర - యీదనుజారిని పూజించుటనీ వెర్రిబట్టిగాదా ॥ అనికృష్ణుని దూషించిన శిశుపాలుని గని ధర్మజుడు - కృష్ణుని - ట్లనకు మహాఘనుడు - జగద్ర - క్షణుడు సర్వసముడు - మాధవుడు - వనజాసన మరపార్వతీశ్వరుల వరమానస ప్రియుడు ॥ యాదవుడని దూషించదగదనిన వాదమాడమించి - నట్టియా - క్రోధాత్ముని గాంచి - మురారి - క్రోధంబున వచ్చి - శౌర్యమున - తా దూషించిన శిశుపాలుని యాంతక్షణమె వధించి ॥ నప్పరాత్పరుని గని పాండవులపుడతి మోదముతోను - మ్రొక్కిరి - మం - మెప్పడు దయతోను - బ్రోవుమన - తప్పక విని తాను - కృష్ణుడనే - నప్పామి మ్మెప్పుడు రక్షించెదనని యా ధర్మజుకనెను ॥ అంతట కృష్ణుండ

రిగినపిమ్మట నాసుయోధనుడును - తత్సభా - వింతగాంచుటకును - వచ్చి
యొక - కింతనిగానకను - పంకమున - వింతగపడగని ద్రౌపదిభీముడు విక
వికనవ్వగను ॥ లజ్జవోయిచని దుర్యోధనుడుల్లాసమువదిడించి - వేసిత
న - సజ్జనుబవళించి - యున్నయా - లజ్జశకునిగాంచి - సుయోధన - యి
జ్జగంబు నేలుచునిట్లుండగ నేమితకు - వదలంచి ॥ జూదమాడి గెల్పించె
దలెమ్మని సుయోధు నెకొల్కొలిపి - శకునిలే - పోదమనుచు దెలిపి - ధర్మజుని
జూదములోనిలిపి - కపటకృత - సాధుమానసుడు ధర్మజు మ్రోలను శకుని
పాచికలుదొలిపి ॥ యీసారెవరోడినపన్నెండేళ్లకవత్సరమును - అర
ణ్యాని - వాసముండవలెను - శభాసని - వేసిరిపందెమును - ధర్మజుడు - భా
సురాంగి ద్రౌపది నేవురతారోసంబున నోడగను ॥ యుభయులుజూడగ
ద్రుపదపుత్రినీసభకిటు దెమ్మనెను - సుయోధను - డభయంబివ్వగను - ద్రౌ
పదిన్ - రభసముసేయుచును - దుశ్శాసను - డీభరాద్వరదాయను ద్రౌ
పదిసతినీడ్చి దెచ్చియాసభనూ ॥ యెన్నివలువలొల్చిన ద్రౌపదిసతికేక
వస్త్రముండు - పాండవులు - కిన్నలగుచునుండు - సుయోధను - చెన్న
లరగనుండు - ద్రుపదసుత - వెన్నునిదలచుచు బ్రోవుమనుచు మదివేడుకొ
నుచునుండు ॥ దుష్టచరిత్రునితో జూదంబుయుధిష్ఠరుడాడియును - గెల్వ
లే - నష్టకాలముననును - వలదనుచు - నిష్టులుజెప్పినను - వినకతా - మ
హైశ్వర్యంబులోడి పాండవులారణ్యము జేరగను ॥ మానిశిఖామణిబ్ర
హ్మర్షి యునగు శౌనకుడేతెంచి - దండధర - సూనునిగనిమించి - మా
ర్గమును - వానికిబోధించి - దిగులువి - జ్ఞానివొందకుండుననియు కర్మాక
ర్మంబుల నెరిగించి ॥ మానసముఃఖజలంబులు విమలజ్ఞానవహ్నిలోను -
గలపిశో - కానివహాముమాను - జగద్భ్రమ - లోనుమాయమేను - స్వ
ప్నమని - శౌనకుడరిగిన సూర్యోపాసనబూని జేసియమసూను ॥ వర
ములుగైకొని పాండుకుమారులు వనములోపలాను - శాకముల్ - తరు
ణీవండగాను - బోనమా - రగును గుడుచుచూను - గహనమున - పరమ
ధర్మబంధమునగట్టువడి పాండవేయులుండగనూ ॥ కిరాతవేషముధరిం
చివచ్చిన విరూపాక్షుతోను - కవ్వడిబ - వరముసల్పగాను - శివునిజ - స్వ
రూపుగాగ్గాను - పాల్గుణుడు - హరానందివాహసాశివాయనిస్మరించె

మానసమునను ॥ మెచ్చిశివుడుపార్థునకుపాశుపతహెచ్చుబాణమొస
గెఁ - లోకజయ - మిచ్చిభవుండరిగెఁ - యఖండులు - డొచ్చిక్రీడినడి
గెఁ - వలయుశర - మిచ్చెదరన్మునియమరావతిపురి కిర్వ్యారరదమునజరి
గెఁ ॥ నరుడమరావతికేగినయూర్వశిమరులుజెందగాను - యర్జను
డు - వరుసగామమాను - మనినయూ - తరుణికోపమునను - వేశ్యసతి
నమనినపుంసకునిగాశపించినపురందరుండంతటనూ ॥ నరునిగనుంగొని
యూర్వశిశాపమెవరికిదప్పదనెనూ - యేకవ - త్సరాజ్ఞాతమునను -
యుండివెను - కరుగుశాపమనెను - దయమాడఁ - పరసుతునకుదివ్యా
స్త్రములిచ్చిననరుచేకొనివచ్చిననూ ॥నిర్మలమానసుడగుబృహదశ్వము
నిందృండొచ్చియును - పినయమున - ధర్మజుకిట్లనెను - కౌరవులు - దు
ర్మానసులనెను - దైవకృత - కర్మఫలంబనుభవింపవలెనేఘనునకైనగా
ననెనూ ॥ యిలనుకష్టసుఖములెవరికైననుగలవుధర్మరాజా - మున్ను
శని - వలనానలరాజా - యెన్నియిడు - ములబడెరవితేజా - దిగులు
మది - వలమహరిచ్చంద్రునకెంతాపదగలిగెయమతనూజా ॥ అనిబృహ
దశ్వుడరిగినమార్కండేయుడుచనుదెంచెఁ - ధర్మజుడు - గనుగొని
పూజించెఁ - మహాత్మ - మునులనివినుతించెఁ - మునింద్రా - ధనహి
తరాజ్యపిహీనులమైయిటుతగనికష్టములువచ్చెఁ ॥అనిపలికినమునిధర్మ
నందనావినురాముడుతొల్లి - భూసుతఁ - గనితేసుకవెళ్లె - నట్టిరా - వ
ణునిజంపిమళ్లి - జానకితో - చనుదెంచెనుశ్రీరాముడయోధ్యకుసౌఖ్యం
బునవర్తిల్లి ॥ సావిత్రీచందమునద్రౌపదీదేవిభక్తితోను - పతివ్రత - సే
వజేయగాను - కృష్ణుమీ - బావయుండగాను - త్రిమూర్తులు - బ్రోవరెనీ
సత్యమునకుద్రౌపదిబోటికష్టమునకూను ॥ కృతయుగంబునందుధర్మదే
వతచతురాంశంబులను - త్రేతయుగ - త్రితయాంశంబులను - ద్వాపర
ము - ద్వితియంశంబులను - ధర్మమిటు - ప్రతియుగంబునందరుగుకలి
యుగప్రవర్తనంబావలను ॥ నిలచుపాదమాత్రావశిష్టమైకలియుగధర్మ
మును - యల్పవి - ద్యలమోహంబునను - యొకరిమా - టలనుమెచ్చరిక
నే - గగనమున - సలిలహీనమేఘములుజనించునుస స్యఫలహతంబుగ
నూ ॥ నరులుకలియుగంబునకులాభిమానములనెంచరికను - వర్ణసం-

కరముసేయబూను - దురునుహో - సురవాణిజ్యమును - గల్గునని - యరి
గెనుమార్కండేయమహాముని యాపాండవులంతటను ॥ వనవాసము జె
యుచుండిద్వాదశవత్సరాంత్యమునను - కర్మవిధి - యనుభవించవలెను
తప్పదని - యనుమానించకను - పాండునం - దనులజ్ఞాతముసల్పగ వెడ
లిరినయమార్గంబుననూ ॥ నట్టడవిన్నిగైదువ్వులుజంమ్మిపైకట్టకట్టిపెట్టి
దానికిగ - గట్టితోలుజుట్టి - శవంబును - బట్టిపైనబెట్టి - పాండవులు -
గుట్టుగనజ్ఞాతముసల్పేదికనెట్టులనుచుమదిదట్టి ॥ నగోచరముగచరిం
చిమత్స్యపతినగరికెల్లుజనను - తమ్ములను-మగువనెంచితాను- ధర్మజు
డుదిగులుజెందగాను - సోదరులు - వగవకుమన్నామారువేషములవనిప
తిగొలిచెదమనెను ॥ సన్యాసివేషమునధర్మజుడుచయ్యనరాగనెను -వి
రటుడా - పుణ్యునిబిలచియును - యిచ్చటని - పుణ్యముండుమనెను-సం
మ్మతిను - పన్యాసముగాధర్మజువిరటుతోపచీసాడుచుండగనూ॥వంటల
వాడైవిరటునిగొల్వనువడముడిచనుడెంచెగ - మత్స్యపతి - కంటగని
వచించెగ - నీవుమా - యింటనుండమించుగ - మోదమన - వంటలాం
డుచునుపిరటునిగృహమునవలలుడుతానివసించెగ ॥ క్రీడిబృహన్నలన
నివిరటునిపురికేతెంచెనుచూడ - చిత్రముగ - నీడనుండువాడ - ననినవా
మేడనుండుమీడ - పిరటుడన- పేడిరూపమునరాకన్నియలకుపాడనాడ
నెర్పాడ ॥ నకులుడశ్వపాలకుడైవిరటునినగరుజేరితాను - యశ్వశి -
క్షకుండననగాను - మత్స్యనా - యకుండతనితోను - యుండుమన -
చకచకాయనడలునేర్పసైంధవశాలనుండెమేల్గాను ॥ పశులగావసహ
దేవుగోపవేషముధరించిరాగ - మత్స్యపతి - వశుమతీశువలెగా - నె
న్నతా - పశులగాతుననగా - విరటుడా - రసీకునిపలుకులకునుకుశ
లుండైపశులగాయుమనేబాగా ॥ సైరంధ్రివేషంబునద్రుపదజసరోజా
క్షివచ్చెగ - సుదేష్ణను - కురంగాక్షిగాంచెగ - దాసికృత - విరుల్ప
నివచించెగ - మోదమున - విరాటరాజమహిషీసుదేష్ణతానింటనుండ
నియమించెగ ॥ అంతట కీచకుడొకనాడు సుదేష్ణకు-యింటికొచ్చెగ-
సైరంధ్రి - కాంతనుమోహించెగ - సింహబలు -డింతినడుగమించెగ
ద్రౌపదీ - కాంతగ కీచకునింటికిసుదేష్ణకల్లుదేరబంపించెగ ॥ యోచిం

చియువోవక తీరబనియుకీచకు నిలుజేరి-కల్లునా- రా చెలిపదిగోరి- తెం
మనిన - కీచకుతమిమీరి - రంమ్మనిన - నీచుడనీకిది తగునాకీచకరాచధ
ర్మమునుమీరి ॥ అనిసైరంధ్రిహరినిదలచుచునచటనుండిపోగా - కీచకుడు
వెనుకబట్టపోగా - దైవపను - పునదనుజుడు రాగ - మూర్ఛిలిన - మన
మునకీచకుడుండగద్రౌపదివనితామణిజనె వేగా - వలలునిసదనంబున
కరుదెంచినలలనామణిగాంచి - వలలుతన - కులసతిగాసెంచ్చి - యెం
చుకీ - స్తలమునకేతెంచి - నావనిన - తెలిసియునన్నుడుగుటమఃరచితివ
నివెలదిమదినిచింతించి ॥ నాథాయేమనిదెల్పుదుకీచకునక్రూకల్లుదేర -
సింహబలు - సౌధముజనక్రూర - కోరనా-నాథులకునుమీర - ననిన
యా - సాధుపల్వనన్నబట్టవచ్చె జనిచంపుకీచకునిశూర ॥ యీలాగునబ
ల్కినవినివలలుడుయాలోచనతోను - ద్రౌపదీ - లోలనయనతోను -
నిశీధివేళలోపలాను - నర్తనవి - శాలకుకేసరిబలునిబిల్వనేచక్కాడె
దననగాను ॥ అంతటకీచకుడాసైరంధ్రికాంతను మోహించి-సంతతము
నింతినిజింతించి - తాపమున - కంత్తునిదూషించి - సైరంధ్రి - దంతిగ
మనరమ్మనిపిలచినయాతరుణికోపముడిగించి ॥ వలదనిజెప్పినవినవని
ద్రౌవది - వలపుగతలవంచెన్ - కీచకుని - పలుకులాలకించెన్-నర్త
న - స్తలముకురప్పించెన్ - వచ్చితా - వలలునికెరిగించినచనిబిరానబ
లకీచకునివధించెన్ ॥ అతివలవలలోజిక్కినవారలగతియీలాగను -
స్త్రీలభ్రమ - వెతప్రుగత్రుష్ణాను - స్వీకృత - సతులుగుంసగాను - వు
దినిపర - సతితతిగోరినజారులకెప్పుడొన్మృతియీలానిజమౌను ॥ పా
తకసుయోధనాధులువిరటునిపట్టణంబులోను - పాండునృప - జాతులుం
డగాను - వారిక - జ్ఞాతభంగమూను - సేయుటకు - యాతతగోతతి
బొదివినబృహన్నలపుడుత్తరునకుతాను ॥ సారధిగాకురుసైన్యముమీద
కుచనుదేరంతటనూ - యుత్తరుడు - కౌరవులనుగనెను - అర్జనా-శూ
రులెవరోయనెను - కురువర - ధిరులుత్తరాయనికవ్వడిసదార్జరు జెప్ప
తావినెను ॥ ఉత్తరుడుత్తరివణకిరథంబునతత్తరిల్లిధుమికెన్ - నేనుమ
ల్లోత్తుననుచునురికెన్ - యర్జనుం - డుత్తరుబట్టురికెన్ - బట్టితె-చ్చి
త్తరినెగెల్చెదరథసారథివీవుగంమ్మనుచుబలికెన్ ॥ సరేననుచుకవ్వడి

మాటలకు త్తరుండు సరగునను - పార్ధునకు - వరసారథ్యమును - సేయ
గా - నరు రాకడగనెను - సుయోధన - బిరానవచ్చెటివాడర్జునుడనిభీ
ష్ముఁడపుడిట్లనెను ॥ పదమూడేడులునిన్నటితోసరి పాండుకుమారుల
కు - కష్టము - ల్వొదలెనేటివరకు - వచ్చెనిదె - కదనరంగమునకు - క్రీడి
పుడు - కొదమసింగమాకలితోనశనముగోరివచ్చెనటుజనకు ॥ భీతిమా
టలేలపల్కెదవుచాల్నీతిగాదుమాను - నదీసుత - లేతమాటలేను - వి
ననుపో - సూతపుత్రుడేను - గెల్తుమని - గోతతిబాదివిరికర్ణుసుయో
ధనుకోపావేశంబుననూ ॥ వెడలివచ్చికవ్వడికడువడికురుపీరులడవిలో.
ను - చిచ్చుల-పిడుగువలెనుతాను-సొక్కకమ్ము-కడురయంబుగాను - వే
యగలె - చిడిముడిబడిసొక్కొక్కయుకౌరవసేననిద్రవోవగను ॥ యి
క్కురుసైన్యముసొక్కువదలుత్వరదిక్కుకరిగిచూసి-నదీసుతు - నొక్క
నివిడజేసె - తక్కినవి - మక్కువేయొగోసి - తెమ్మనిన - ఘుక్కునతల
పాగాల్గొసుకతేరెక్కినను త్తరుజూచి ॥ నరుగోగణమునుమర్లదోలు
కొనివిరటునిపురిజేరెలె - వారలుసి - దురదెలసియునదరెలె - కురుపతి
స - మరమువలదుమీరెలె - భీష్ముడన - మరలతమపురంబునకాకురుప
తిపిరికిమూకవడితారెలె ॥ అచ్చటకౌరవశూరులువిజయుండజ్ఞాతము
లోను - వచ్చెనని - యెచ్చరించగాను- భీష్ముడవి - పిచ్చిమాటలనెను-
యజ్ఞాతం - బచ్చటికిరాకమున్నెవెళ్లిననయందరొప్పిరంతనూ ॥ పిరా
టూర్జుతోపాండుసుతులుతామరుగురూపులాను - దెల్పితం - మ్మెరుగ
జేయగాను - మత్స్యభూ - వరుడు వేడగాను - విరటనీ - మరుగు
ననజ్ఞాతముసల్పితిమనమత్స్యమహీశుండనెను ॥ నాకోరికలుఫలించెన
గ్జనానాకుమారిసేను - యొసంగెద - గైకొనుమనగాను - విద్యోసగి-
చేకొనదగదనెను - కోడలిది - నాకుమాఁడభిమన్యునకింమని నరుడ
వనీశ్వరుకనెనూ ॥ అభిమన్యునకు త్తరకు విరటుడొక్కశుభముహూర్త
మునునూ - వివాహం - బభిరామంబుగను - జేసిమహ - విభూతినొ
సగగను - బలరాముం - డిభరాడ్వరదుడు కృష్ణుడరుగుదెంచిట్లనెధ
ర్మజుతోను ॥ కపటద్యూతంబాడిరాజ్యమున్నపహరించినారి - భూ
మిపా - లిపుడుమీరుకోరి - సుయోధను - కపాయంబుమీరి - సేయ

కొాక - నుపాయసూక్తులమానిసినంపుటయుచితమనెనుదనుజారి ॥ హ
రివాక్యములెస్సనిబలదేవుండాసభలోననెను - కృష్ణపలు - కీర్తుతెరం
గులకును - మేలుయొ - క్క్రరునిబంపవలెను - బంపియా - కురుపతి
మదికనుగుణ్యంబుగప్రాల్గోరియడుగవలెను ॥ సుధర్మరాజోడినరాజ్యం
బునుజూదంబునగెలిచెఁ - శకునితా - యదార్థమాడించెఁ - జూ
దమున - యుధిష్టరునివంచెఁ - కౌరవుల - నధర్ములనుటకుకారణమే
మన - యాసాత్యకికోపించెఁ ॥ యిష్టంబునజూదంబాడిరనుచునిట్టు
లాడమేథా - ధర్మజుని - కష్టపెట్టలేదా - వారునీ - కిష్టులనుచుగాదా -
సుయోధను - కిష్టంబునబోధించినవినునాదుష్టమానసునిమీద ॥ కదనరం
గమునగానివారిపనికుదురదనుచులేచి - దృపదుడా - మధుసూదనజూ
చి - నామదికి - విదితంబిదితోచి - యున్నదన - మధుసూదనుడాదృపదు
నియోచనమంచిదనెనుతలయూచి ॥ కౌరవులునుపాండవులుమాకొక
టిగానివేరుగాము - సుయోధను - జేరపోవుసాధు - పాండవులు - గోరు
పాలులేమ - పొమ్మనిన - పోరుజరుగునావలననికృష్ణుడుజేరెద్వారవతి
పాదు ॥ తనకుసహాయముకృష్ణునిగైకొనతలచిసుయోధనుడు - ద్వార
వతి - చనుదెంచగనపుడు - పరుండెను - వనజనాభుడతడు - రాజసము
గనితలదెసనుండెనుసుయోధనుడుకాల్క్రడుండెనర్జనుడు ॥ తల్క్రడను
న్నసుయోధనుగానకమేల్కనిముందరనూ - అర్జునిపల్కరించగాను
మోళ్లనే - తల్క్రడొచ్చెననెను - సుయోధన - కాల్క్రడనున్నార్జనుని
మోళ్లనేగాంచితిననియిట్లనెను ॥ గోపాలురపదివేవురనొక్కరుగోరి
డినన్నొకరుఁ - కృష్ణుడన - కోపంబునమీరెఁ - సుయోధను - గోపా
లురగోరెఁ - పాల్గుణుడు - నాపాలికిరంమనియాశ్రీమన్నారాయణు
గోరెఁ ॥ పదివేవురగోపాలురదోట్క్రనిబలరామునితోడ - సహా
యము - కదనమునకువేడ - వినిహాలా - యుధుండతనితోడ - సుయోధ
న - యెదియెటుబోతేనేమినూరకుండెదనేరానటుచూడ ॥ అనవుడుసు
యోధనుడుడాకృతవర్మనిపాలికిజనెను - వకక్షో - హిణిబలంబుతోను -
సహాయము - చనుదెంచెదననెను - వినిసుయో - దనుండునిజపురికరిగెశ
ల్యుడాధర్మజుగనవచ్చిననూ ॥ గనిపాండవులుకృతాంజలులైశల్యునిపూ
జించియును - కాంచనా - సనమునసుంచగనూ - ధర్మనం - దనునకుద

యగనేను - కష్టముల - ననిపియుసుఖులైయున్నారాయనవినిధర్మజుడి
ట్లనేనూ ॥ మీదయవల్లనుకుశలంబేమామీదకరుణతోను -నీవ్రమం-మా
దరించవలెను - యనినవిని - సాధుశల్యుడనెను - యేమడుగు - కాదనకి
చ్చెదనిననిశల్యుతోకాలసూనుడిట్లనెను ॥ సారసాక్షుడర్జునునకుసూ
తముసల్పనున్నవాడు - కృష్ణుసరి - సారథియీలేదు - జగంబుల - మీరు
దక్క లేదు - కర్ణునకు - సారథివివైనసవ్యసాచినిసారకృపనుగాపా
డు ॥ పూర్ణకటాక్షంబునశల్యుడుయమపుత్రునకిట్లనెను - కర్ణునకు -
నిర్ణయముగనేను - హీనగురి - కర్ణకఠోరమును - జెప్పుచును - క
ర్ణునిసారథి నైనైపార్థుని గాపాడెద నయమునను ॥ నహుషుడు
కృతమర్ణయముల బిడౌజునతికష్టంబులను - బెట్టెశచి - సహి
తంబుగధరను - విధికృతం - బహునిర్జరులకును - దప్పదా - న
హుషునికైవడికౌరవనాథుడునాశమొందుననిజనెను ॥ యక్షౌహిణీలు
పదుదొకటిగూడెనాసుయోధనునకు - కౌరవుల - శిక్ష సేయనిటకు -
పాండవుల - కక్షినిమాన్పటకు - ధర్మజున - కక్షౌహిణులేడుగూడె
పాండవరక్షణంబుకొరకు ॥ సంజయుడాదృతరాష్ట్రునిపనుపునజనిధర్మ
జుతోను, - సంధిసే - యంజనుమనితాను -ధర్మజున -కంజలిజేసియును-
మ్రొక్కి - యా - సంజయుడరుదెంచియుకురుపతితోసారపరాక్రములనె
ను ॥ కౌంతేయులుమునుమీసేతలకునుకనలుచున్నవారు - ధర్మమే -
సంతసమనువారు - కౌరవకు - లాంతంబనినారు యుద్ధమా - పంతం
బెజయమనిధర్మముకురుపతికిజెల్పుచున్నారు ॥ అనిసంజయుజెల్పిన
పాండవులపరాక్రమునుదినెంచి - దృతరాష్ట్రు - మనమునజింతించి -
భీమసే - నునిలావృదలంచి - సుయోధన - మనముగెల్వరాదీసంగ్రామ
ముమానుమనినప్పగాంచి ॥ కృపుడుగురుడసాధ్యబలులునాహవనిపుణు
లుండగాను - కర్ణుడే - నుపైనుండగాను - పిరికిపాం - డుపుత్రులేవు
రును - గెల్తురను - విపరీతోక్తులు మానుమురాజ్యంబేమివారికివననెను॥
మరునాడాపాండుకుమారులుహరిమందిరమునకొచ్చి - పాండవులు -
కరములుముకుళించి - వినయమున - పరమాత్ముని గాంచి - మనవివిను -
వరదామాజనకుడుమిముజూపియునరిగెననుచుప్రార్థించి ॥ దేవాదా
యాదులతోకలహద్వేషమేలనయ్యా - కౌరవుల - కీవుజెప్పవయ్యా - కరి

పురం - బీవటుబోవయ్యా - వినవయా - బావాదృతరాష్ట్రునితోమా ప
గభాగమిమ్మనయ్య॥కల్లలాడిపాలివ్వనివారికికలినపజయమనుము - కృ
పాదుల-నెల్లజెప్పుమనుము-కడకునై-దూళ్లయివ్వమనుమూ-కాదనిన-
యెల్లవారికిని జెప్పిరంమ్ము మనమేమిసేయగలము॥పక్షపాతగతిమాదెస
నుంచుటబాగుగాదుదేవా - ధర్మయుత - మక్షయంబుగావ - నుభయ
లకు - కక్షిమాన్పనీవా - దీనసం-రక్షారమ్మనిపల్కి-నకృష్ణుడురయము
నకరిపురిపోవ ॥ విదురుండెమరేగియుతాకృష్ణునకింటవిందుజేసి-పాం
డవుల - పదిలముతానరశి - హరినిసం - మ్మదమానసుజేసి-పనుపగా-
కదలినరుగుదెంచినకృష్ణ నకునుఘనమర్యాదలుజేసి ॥ వదరిసుయోధను
డిట్లనెహరితో వాలుదెలియలేక - నీవుమా - సదనమునకురాక - శూ
ద్రుడని - మదినెరెంగలేక - కేశవా - విదురునింటనన్నంబుగుడుచుటది
హితవానెసువివేక ॥ మాయింటికిరాకుండు టేమనినమాధవుడిట్లనె
ను - శౌరినుతి - జేయకనుండినను - హీనజా - తీయుండినవలెను - యు
వ్వరగు - నాయెడమదిభక్తియుగలవాడెనవని బ్రహ్మణుండనెను ॥ న
మ్మినహరిభక్తులదూషణయమనరకప్రాప్తమవును - విదురుడెద - తం
మికంటియనును - నాలవకు - లంమ్మనదగదనెను-శ్రుతీధర -బ్రహ్మ
జ్ఞానంతుబ్రాహ్మణాయనిపల్కగవినవనెను॥ప్రియమెసగంతగపిలచియ
న్నమునుబెట్టుటలెస్సనెను - నీవుమ-ర్నయమానసమునను మాదెసక్-
ప్రియుడవుగావనెను-యెట్టులన - నయగుణులేవ్వరుపాండుకుమారులు
నాకుప్రాణములుధరను॥పగవారలయన్నంబుగుడుచుటదిపాడిగాదువి
నుము - పాండవుల - పగమదిసంతతము-మీకుగల - దుగనుకతగవి
నుము - ప్రాణముల్ - పగగొనువారలబోనముగుడుచుట తగదందురు
నిశ్చయము ॥ ఆకొల్పునవారందరువింజ్జంబాకిడినతెరంగు-నుండిరచ-
లాకృతినిదొడంగు - కేశవా - లోకనమునెసంగు - నప్పుడుగని - యా
కృష్ణుండనెపాండుకుమారులయరపాలిట్లనొసంగు ॥ బాయనివైరంబే
లావనిసగపాలుయివ్వరాదా - వారుమీ - దాయాదులుగాదా - పాం
డవుల - దాయబాక్కలేదా - సుయోధన - మాయబ్రతుకులెవరికిశా
శ్వతముమంచినిగనరాదా ॥ నంమినవారినిచెరచుటనీకిదిన్యాయము
గాదోయి - మనశేరీ - రంమ్మునిత్యమోయి - కీర్తియే - కంమునిలచునో

యి - వారిపా-లింమనిపల్కి-నవినిసుయోధనుడుతంమికంటివినవోయి ॥
యేనుసూది మొన మోపినమాత్రం బేనిభూమినివనూ-పాండవుల - కేను
భాగమివను-బట్టినిర్-బోనునుంచెదాను - వారొచ్చిన-సాన లేనికత్తులే
మి తెగుననిసాహసంబుబూనగనూ ॥అష్టాతురినాముదువిశ్వాకృతినపు
డుదాల్చి తాను-యంధునకు-దృష్టియివ్వగాను-తన్నుగని-దృష్టితీయుమ
నెను-దీసియా-మష్టశకునిమశ్వాసనాదికృతదుర్బోధలువలదనెనూ॥ హ
రికర్నునితనయరదమెక్కుమనియావలజనియనెను- వారలే-వురకునన్న
వనెను-ద్రుపదసుత-వరించురమ్మనెను-కర్నుడనె- వరదావారలునన్నున
మ్ముకొనివలయుధనంబివ్వగనూ॥ నట్టేటిలొపుట్టిముంచివిడచియుపెట్టి
రాదగూను-యర్జనుడు-గిట్టికేనురాను - నల్వురను-గొట్టుటకునుపోను-
శౌరినీ - విట్టులాడతగదనికర్నుడుతావెళ్లెకృష్ణుడంతటనూ॥ వనజాక్షు
డుచనుదెంచిధర్మజునిగనుగొనియిట్లనెను - సకలధర -జనపతులుండగ
ను - సుయోధను - డనెనుభాగమివను - పొంమనిన -చనుదెంచితిసంగ్రా
మమునగానిచక్క-పడడనగవినెను ॥ కడువడిదృష్టద్యుమ్నాదులకు సే
నాధిపత్యమిచ్చి - భేరినిన - దడరుగమూయించ్చి - కౌరవకు-లడవిగొ
ట్టనెంచి - పాండవులు -వెడలెకురుక్షేత్రంబునకుసమరవివాహముగమ
దినెంచి ॥పాండవులాకురుభూమికిరాగనిపల్కె-సుయోధనుడు - శాత్ర
వుల - ఖండించెనమిపుడు - యరదముల - దెండి వేగమిపుడు - పెనకువ
కు - లేండిలేండిరాండిరాండిపాండవదండమీదికిపుడు ॥ద్రోణకర్నకృ
పకృతవర్మాదులసేనపతులగాను - జేసితా - సైనికులతోను - సమర
మున్ - బూనిలేవగాను - భీష్ముడని - యేనీవతిరథుడవునీతమ్ములనెంచ
గసమరథులనెను ॥ మనబోజాగ్రణికృతవర్మశల్యబాహ్లికులతిరథులు -
లక్షణశ - కునివినుసమరథులు - దండధా-రణులునర్ధరిథులు - సైంధవు
డు - మొనత్రిగర్తపతులేవురుతోబుట్టువులుమహారథులు ॥ అతిరథోత్త
ముదుద్రోణాచార్యుండందునిందులాను - కృపుండతి - రథుడుభాను
సూను - డర్ధరథు - డితడనిదెల్పగను -కర్నువిని మతికోపంబుననదీసు
తునితోనతడిట్లనెరయమునను ॥ వీవర్ధరథుండవంటివితక్కవేమిజ్ఞా
చినావు - యర్ధరథు - డీవునేనులావు - కయ్యమున - రావుచూచెదావు-
యుసినవిని -యావలభీష్ముడుజెప్పెసుయోధనుకాపాండవులలొలావు ॥

గనయుధిష్ఠరుండతిరథుడుకవలుగాంగేయుడుసమరథులు - ద్రౌపదీ-తన యులుమహారథులు - యుత్తరుం - డనిలజుడతిరథులు - ఉత్తములు-విను మత్స్యపాంచాలావని-పతులిరువురుమహారథులు ॥వరాతిరథులకుతల ఘటోత్కచుడువాసవసూనజుడు - చేదిభూ - వరశిశుపాలజుడు - మ హారథ - కరులుపాండ్యాడతడు - నధిరథుడు - నరుడీమానమువాడనవశ మేనాజివైరిజితకరుడూ ॥ అనిదెల్పినవిశిసయోధనుడుభీష్మునిలావడు గగను - నేశిఖం - డినియొక్కనిగనను - యుద్ధమున - ననుజయించరిల ను - భీష్ముడనె - ననిజనమేజయునకు వైశంపాయనుడు దెల్పవినెను ॥ నందందనామంగళమిదెగోవిందసదానంద - సూరిజన - బృందనుత ముకుంద - యిందిరవ - సుంధరధవమంద - రాద్రిధర-సుందరాంగయం మ్మనబోల్లనవందితపదారవింద ॥

కందగీతిగర్భచంపకమాల.

మురహరిపాండవావరదభూధరధారణవాసుదేవతా । మరవి నుతాధిపాపరమమానిజనార్చితపాదపద్మకా । వరకరిరక్షణాగరుడ వాహరమాపతికామరూపకా । తరలకృపామతీవసుధతల్లెనబోల్లుప రవాసపాలనా ॥

గర్భకందము.

హరిపాండవావరదభూ।ధరధారణవాసుదేవతామరవినుతా ।
కరిరక్షణాగరుడవా । హరమాపతికామరూపకాతరలకృపా॥

గర్భగీతము.

వరదభూధరధారణవాసుదేవ।పరమమానిజనార్చితపాదపద్మ।
గరుడవాహరమాపతికామరూప - వసుధతల్లెనబోల్లురవాసపాల ॥

గద్య ॥ ఇది శ్రీహరి చరణారవింద మకరంద బిందుాస్వాదనిందిందిరాయమా న మానస కంభ్మువంశపయః పారావార రాకా సుధాకర నాగిసేనికృ ష్ణదునాయని తనూభవ తారాశశాంక శ్రీకంఠశౌరిమోహినీవిలాసద్వ యనాటకాలంకార నిర్మాణ యశోధురంధర వెంకటకవీంద్ర ప్ర ణీతంబైన శ్రీమహా భారతార్ణవలఘుబోధిని,

ఆదిపంచకము,

సంపూర్ణము.

శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు.

శ్రీ భారతార్ణవలఘుబోధిని.

యుద్ధపంచకము ప్రారంభము.

——:o:——

హిందూస్తానిమెట్టు - తోహర.

శ్రీరమణీమణిహృదయేశ్వరమునిసేవితకవిలోలా - కోవిదవి-చారసుగుణశీలా - జలధరా - కారకనకచేలా - జగన్మయ - భూరిదయాచలధరనంమ్మనబ్రోల్పురవరజనపాలా ॥ దేవా వైశంపాయనముని జనమేజయుడడుగగను - మానిజగ - తీవరవినుమనెను - భారతక-థావలదెల్పెదను - ధర్మయుత - మీవారలుసంగరవిజయులుయీమేదినిలోపలను ॥ కురుక్షేత్రంబునరెండుతెరంగులపరిగమివిడిసియును - ఓండొరులు - నరుకగదలచియును - పాండవులు - గురుకృపాదులకును - మ్రొక్కి-కృప - గురులనుజ్ఞగొనిసంగ్రామమునకుకుతుకంబునవచ్చియును ॥ మనమునస్వజనపగాసనంబునకుమరిశంకించియును - క్రీడికృ-ష్ణునితోనిట్లనెను - కౌరవుల - గనబంధువులనెను - శతౄలని - మనసోర్వమజంపుటకుచేతులాడవనినకృష్ణుండనెను ॥ యీవిచారమేటికిరీటి మనకెక్కడివారనెను - వైరిదయ - భావంబునమాను - జీవునకు-చావులేమపూను - విగ్రహము - భూవిభులకుధర్మంబనికృష్ణుడుపురికొల్పెనవినితాను ॥ నరుడుశిఖండినిముందిడుకొనిసురనదిసుతుబడనేశన్-తూర్పుతల - శరతల్పునిజేసెన్ - శకునిసో - దరులనువధజేసెన్ - సంశప్త - కరిబలంబుబరిమార్చశౌరినరుడరిగిశౌర్యమునడాసెన్ ॥ అచ్చట సంశప్తకులతోటినరుడాహవహంబుజేయన్ - వెళ్లెనని - హెచ్చుకేకవేయన్ - గైమవుల్ - దెచ్చిపట్టుటాయన్ - శౌర్యమున - నిచ్చటకౌరవసైన్యకులుమహావిరావేశనులామెన్ ॥ ఖరాన్పురిజరిపాగాల్మెరయ

గశిరంబుననుజుట్టి - తిలకము - లైరయనుచుటపెట్టి - యస్త్రము- లక్క
రాబ్జమునబట్టి - తురగముల - కరుణకాంతివస్త్రభూషణంబులు ఖురుసై
నీకులుగట్టి ॥ భారద్వాజుడుసంఘటించెనొకపద్మవ్యూహమును - వివిధ
దే - శారాట్టుళములును - గురుశకుని - భూరిశ్రవసులును - ముగ్గరము -
జేరిరివలయాకారంబదిగనిశ్రీశునల్లుడిట్లనెను ॥ కీచకాంతకాపినుమా
జనకుడుక్రీడిజెప్పెదీని - సంగతిక - యోచనేలబూని - జయించెవ - రా
చమూకపైని - ధర్మజుడు - జూచిబాలుడవునిన్నంపుటమది చొరదనపివి
బిరుదూని ॥ పురారిబలారిమురారిక్రీడిటువుత్తెంచిననేనూ - జయించె
ద - సరకుసేయననెను - నరసుతుం - డరిగెవేగముననను - చొచ్చిపటు -
బిరానకౌరవమహార్ణవంబునదిరుగుమందరగిరోను ॥ నరుకుమారునర
దంబెత్తెరగునదిరగెఫౌజులోను - గైదువులు - చురుకుసేయుచూను - ల
క్ష్మణుని - నురుముసేయగాను - సుయోధను - పరిగమిసౌభద్రునిబొదివిరి
శరపరంపరలుగాను ॥పాండవులభిమన్యునకుదోడుజనపద్మవ్యూహము
నా - సైంధవుం - డుండెనడ్డమూన - జొచ్చుటకు - గండిలేదుగాన -
సుయోధను - దండొకటైయభిమన్యునిచదిపిరిదయనాశనధర్మమున ॥
ఆసమయంబునవాసవనందనుడాసంశప్తకులా - సదమదము - జేసివ
చ్చెచాలా - దుఃఖమున - గాసిజెందుకాలా - సుతునిగని - వాసవనంద
నుడన్నానీవిటువగపుజెందెదవదేలా ॥ అనినసవ్యసాచికినెనుధర్మజుడ
భిమన్యుడుసేన - జొచ్చెమే - మునుజనుటకుబూన - సైంధవుడు - మొ
నకడ్డముబూన - వారునీ - తనయునియధర్మముననుజంపిరనవినికిరీటికో
పమునా ॥ ప్రతిజ్ఞగొనిఫాల్గుణుడుసైంధవునిహతమొనర్చెభూరి - కోప
మున - వితతిసేనపోరి - సకలనర - పతులజంపెకోరి - క్రీడిమది-ప్రతా
పశీలుండైసుయోధనుసిబలముజంపెనటమీరి ॥ యిలావంతుజంపినయ
లంబిసునిచలమునవధియించెన్ - ఘటోత్కచు - డులాతితతినెంచెన్ -
శత్రులని - బలంబులణగించెన్ - కోపమున - జలజాప్తసుతుండాఘటో
త్కచునిశక్తిగొనివధించెన్ ॥ విరాటద్రుపదులద్రోణుడుగూల్చినవీరా
వేశమున - భీముసో - దరులుసంగరమునా - ద్రోణుపై - శరములేయ
బూన - ద్రుపదనృప - వరకుమారుడాద్రోణునికంఠముదరిగెనిముషమా
త్రమునా ॥ ద్రోణుడుమృతిబొందినసుయోధనుడుభానునంధనునకు-స

ర్వసే - నానివహంబునకు - నాధిపతి - గానుజేసెరవికు - మారుతన -
సేనలమకరవ్యూహంబునిల్వజేసెనుబవరంబునకు ॥యింద్రజునకుధర్మ
నందనుండనెవీరయుద్ధమునకు - కర్ణుడాక - సాంద్రసేనకిటుకు - కట్టె
మక - రేంద్రాకృతిమనకు - తెరువేమన - చంద్రవ్యూహవిధానంబుని
ల్పిసవ్యసాచిసేనలకు ॥ ధైర్యముగనుమధ్యప్రదేశమునతానుండినడా
సెఁ - ధర్మజుడు - క్రౌర్యంబునదూసెఁ - శరంబులు - దుర్యోధనునే
సెఁ - విరథుడై - శౌర్యహీనుడైసుయోధనుండాశల్యసేనచాసెఁ॥ పాం
చాలకుమారులరాధేయుడుప్రాణంబులుదీసెఁ - భీముడది - గాంచి
కర్ణునేసెఁ - విశిఖములు - ద్రుంచికర్ణుడేసెఁ - హస్తిగని - పంచా
స్యునిచందమునకర్ణుపైపాల్గొనుండువడిడాసెఁ ॥ కురుకుమారుల
జనునిదాకిధరగూలిరిదుశ్శాస - నుండువడి - నరుగుదెంచిరోష - భీ
ముపై - కరుగజంపెవాస - వతనయుం - డరివృషసేనునివధించెసంగ
రపరమకౌతుకనివాస ॥ సూతతనూభవునకుశల్యుండనెశూరుడర్జ
నుండు - సమరవి - ఖ్యాతయుతయశుండు - క్రీడితోకి - రాతుడైశివుం
డు - నోడెనీ - వాతనిగెల్వగలేవనకర్ణుండాగ్రహంబునను మెండు ॥
కుటిలాత్ముడమనపగవారలబహుగానియాడెదవేలా - శల్యనీ - కుటి
లత్వముదూల - నర్జునుని - తలద్రుంచెదచాల - క్రోధమున - చటులప
రాక్రమయహిశరంబుగొనశల్యుడుగనియిదిమేలా ॥ రాధేయాగురి
గాదనచిత్తముక్రోధమునచలించెఁ - కృష్ణగధ - మాధారుణికుంచెఁ -
యర్జనుని - మీదప్రయోగించెఁ - యహిశరం - బాధనుంజయునిమకు
టముద్రుంచియుక్రోధంబునతిరిగొచ్చెఁ ॥ సర్పముఖశరంబునారుశర
ములసదమదంబుజేసెఁ - క్రీడితా - నేర్పరచియుదూసెఁ - హైదువు
లు - గూర్పుగానుజేసెఁ - కర్ణుపై - దర్పంబునపదిశరంబులనగొనిధ
నుంజయుడువడిజేసెఁ ॥ రాధేయునిరథచక్రముగ్రుంగినరథముడిగిట్ల
నియెఁ - ధరస్తుడ - మీదలేయకనియెఁ - యరదమే - త్తెదతాళు
మనియెఁ - రథస్తుడ - మాధవునకు నీకు వెరచిగాదిదిమంచిధర్మమని
యెఁ ॥ క్రీడిమోలనాగలనుండికృష్ణుండేడధర్మమనెను - మున్ననీ-
కేడపోయెననెను - యీతగవు - నేడబోడమెననెను - పదుగురుఁ -
గూడిక్రీడిసుతుజంపిననాడిబాడిఏడజనెననెను ॥ ధనుంజయాసంది

యంబేలననమనంబుననురోష - వహ్నిదరి - కొనంగనరుహేష - మ
హాస్త్రం - బును చేకొనిపూషా - న్సుతునితల - దునిమెఘోరశరమాక
ర్ణునితలదొగెరక్తమునభాస ॥ రాధేయునిదలచుచుకురుసైన్యమ్మురణ
ముబాసిబరచెన్ - సుయోధను - ఖేదముకృపుజూచెన్ - ద్రోణిక-ర్ణా
దులెల్లసమసెన్ - మాటవిను - మాధవసహాయులతో కయ్యంబికమా
నుమనినకోపించెన్ ॥ బలాధిపత్యముశల్యునకిచ్చినబవరంబునగెలుచున్-
యనుచుతా - బలికిశల్యుబిలచెన్ - మద్రవిభు - డలఘుడొచ్చినిలచెన్-
సుయోధను -బలాధిపత్యముశల్యునకిచ్చినపాండుసుతులపైకొల్పెన్ ॥ వ
నజాక్షుడుధర్మజునిగనుంగొనివచ్చెశల్యుడనెను - మేనమా - మని
మానసముననను - దయవలదు - మనుజపతులకిలను - శాత్రవుల - కనలి
జంపవలయుననధర్మజుడనఘుటుజేసెదననెను ॥ కురుసైన్యముసమర
మునపెడలెభాసురశౌర్యంబునను - కరులుకరు - లరదమునరదము
ను - హరులుహరు - లరికార్యంబునను - గలసిరిటు-పరిగమికురుపాం
డవులుకయ్యమునపదునెన్మిదిరోజునను ॥ నకులుడురాధేయునిసూనుల
పైనరదంబునడాసెన్ - భాసురాం -బకములుమూడేసెన్-వారిఘో-
టకములుబడవేసెన్ - వీరసా - యకంబులనుచేకొనియుచిత్రసేనాధి
పుప్రాణముదీసెన్ ॥ అన్నచిత్రసేనుండువడినగనెనంతసత్యసేను -
డుసుశర్మ - లన్నవైరితోను - గలసివిర - థున్నిజేయగాను - ద్రుపదసు
త - గన్నశృతసోమునిరథమెక్కియుకనలిమాద్రిసూను ॥ డిరువదిశ
రంబులేసిసత్యసేనజీవంబునుదీసెన్-సుశర్మం -డరుగుదెంచిడాసెన్-
యరదమును - నరికిపారవేసెన్ - వెరెయొక - నరదంబెక్కియునకు
లుడుసుశర్మశిరముద్రుంచివేసెన్ ॥ పడముడిశల్యుడుగదాసంగరమువి
డిబడిరాపేశన్ - వెనుకకే - డడుగులుజనిదూలెన్ - భీముగద - కడరి
శల్యుసోలెన్ - కృపుడుగని - బడినశల్యుదోట్కొనిజసేనాజికిపాండవా
గ్రజువెడాలెన్ ॥ తెప్పరిల్లిమద్రేశ్వరుడంతటతేరెక్కియుడాసెన్ - ధ
ర్మజుని - గొప్పశరములేశన్ - వైరులను - చొప్పడగనుజేసెన్ -యప్పు
డా - చొప్పుగనివృకోదరుండుభల్లముగుప్పెనుమద్రేశున్ ॥ యురు
వడిసురథుండాగురుసుతుపైనరదముబరపించెన్ - గురుసుతుం-డరిసు
రథునిగాంచెన్ - బాణమున - సురథునివధియించెన్ - సుయోధను - శ

రపంచకమునదృష్టద్యుమ్నునియురువడిగదద్రుంచెన్ ॥ పులులచంద
మునశల్యధర్మజులుదలపడిరాలమునా - యొండొరులు - చలంబునను
బూన - ముకుందుడు - గెలుపుధర్మసూన- యనినహరి - పలుకులువి
నిశంకింపకధర్మజుడలఘుశౌర్యమునా ॥ భక్తిమీర హరిహరాదుల
నుతనభావమునసుతించె-ప్రణతుడై - శక్తినిస్మరియించెన్ - గైకొని
యు - నోక్తిగగురిగాంచె - ధర్మజుడు - శక్తిప్రయోగించినయనిశ
ల్యుసిజంపిరక్తమునముంచెన్ ॥ గనిశల్యానుజులుధర్మజునిపైగదియగవ
ధియించెన్ - చూచిశ - ల్యునిచుట్టములొచ్చెన్ - పాండుతుటు - ము
నబిరానజొచ్చెన్ -ధర్మజుడు-మనిమెదుర్విషహప్రభృతికుమారులననిల
జుండువధియించెన్ ॥ ఉలూకుండుచనుదెంచియుసహదేవునిపయికసి
ముసగి ॥ నిశితశర - ములనేయగమెలగి - ఉలూకుని - తలదునిమెనుపెన
గి - చూచిసౌ - బలసుతుండుబడకనుగ్వనశ్ర్వలుబారదుఃఖమునకల
గి ॥ సుగుడశకునిసహదేవునిపైతనమగతనంబుజూప - త్రిశరములు -
నిగుడించినకోప - మునశకుని - నెగతాళియుసలుప - సహదేవుడు - న
గుచునుమాషుఁ పారకనిలుసంచతనిశరంబులుచాప ॥ మునసుద్రుంచి
కౌరవదుర్నయతతిమూలమనిదలంచి - శకునితల - మనిమెననుజుగాం
చి - పాండునం - దనులుసంతసించి - రపుడుహృత - జనశేషులుజనిసు
యోధనునిగనిశకునిచావునెరిగించి ॥ పుడమిరేడుపనుపునజనిపరిగమిగా
డసెసంగరమును - సుయోధను - విడచివెట్టితాను - వెరచియొక - మ
డుపులొపలాను - దాగగసి - వెడలివచ్చిధర్మజుడుసుయోధనుకిట్లనెనిం
మడువునను ॥ సొచ్చియుండమేలెశూరులకిదిహెచ్చుగాదులెమ్ము - రా
జులిది - మెచ్చరనుచునమ్ము - చావునకు - నిశ్చయించిరంము-నీసుతుల్-
జచ్చినసీకీబుద్ధెటుబొడమెనురాజరాజలేలెమ్ము ॥ పగగొనిభాగంబివ్వ
కమ్ముమ్మలబాధపెట్టలేదా - లక్కయి - ల్లుగలపెట్టలేదా - దాగితే - న
గుబాటునుగాదా - సుయోధన - మగతనంబుగలమీసంబుంటెమాపయి
రారాదా ॥ రమ్మనవినిదుర్యోధనుండుధర్మరాజునకిట్లనెను - నాకు
నర - దంములులేవనెను - కుమారులు - తంములురణమునను - సఘ
సెదా - హంముగొంటిడస్సితిపోటులచెనయినసమరమునను ॥ చ
క్కగనొక్కసికొక్కడువచ్చియుసాహసమునపోరు - డటులగా - కొ

కఱనిప్పైబారు - బడినసే - చాకఱమయినశూరు - డనగమిము - ని
కఱమునీతమ్ములనుకేశవునిచకాఱడెదననిచారు ॥ గదాఘండీతుండై
ప్రచండబుననుకదలివచ్చితాను - సుయోధను - మదసుభీమసేను - గద
లుగొని - కదనరంగమూను - సల్పిరరి - మదగజమును మదగజము పోరిన
టుగదాకౌశలంబునను ॥ యవ్వరులావనియడిగినకృష్ణుడుకవ్వడికిట్లనె
ను - సుయోధను - చివ్వకుమిగులనెను - వినియుతా - కవ్వడిహరికనె
ను - పవనసుతు - డెవ్విధమునగెల్చుననగకృష్ణుడుకవ్వడికిట్లనెను ॥
ప్రతినవట్టిమర్యోధనూరువులుభంగపరతుననెను - జెప్పుమా - రుతపు
త్రునకనెను - శాత్రవుల - హతమొనర్చవలెను - యూరువుల - హ్రాతమ
ధర్మమున కపటజూదమున వెతలుబెట్టిరనెను ॥ వడముడిగనకవ్వడి
చెయితొడపైపడిగనివడిగాను - భీమసే - నుడుగద్రవేయగను - సు
యోధను - తొడలువిరిగిపడెను - గనిబలదే - వుడుహలాయుధముబూని
కోపమునవడముడికిదితగదనెను ॥ నాభిదిగువగదసమరముసేయుటన
ధర్మంబుగాదా - యూరువులు - నాభిదిగువగాదా - వీనికిది - యే
భూపతిబోధా - ఊరుహ్రాత - మీభీమునకిదిరీతిగాదనినవినికృష్ణుడుబల
భద్రా ॥ వినవామైత్రేయునిశాపంబునవిరిగెనుతొడలన్నా - పవననం-
దనునిప్రతిజ్ఞన్నా - యభిమ - న్యునివారలుమొన్నా - యధర్మము - కన
లిజంపిరనపినసహించకనుజనెనిజపురిరామన్నా ॥ తొడలువిరిగిపడిసు
యోధనుడుహరితోనపుడిట్లనెను - నీపుక - వ్వడికిజెప్పపినెను - పా
ర్థుణచే - సడిగనియునుగదను - పాపక - ర్ముడువడముడిబడవైచెను మే
ల్నడవడిమరమైనాను ॥ నేలపాలుగా జేయనెమిమ్ముల నాలము
లోపలను - యరదము - న్నెలగృంగగాను - కర్ణునిఱ - గూలజేసియూ
ను - యధర్మము - కాలసుతునిబొంకించిగురునిచెకాఱడితిరనహరివి
నెను ॥ చలమునవిషమిడిపాండుకుమారులజంపదలచలేదా - ద్రౌప
దిఱ - కొలువుకీడ్చలేదా - మీరుసతి - వలువలొల్చలేదా - కుంతికొ
డు - కులపదమూడేండ్లడవులలోపలనిలువజేయలేదా ॥ అనిజనికృష్ణు
డుగాంధారికినమునసుతదుఃఖమును - మాన్పియ - జనునెకడకుజ
నెను - కృపుసుయో - ధనునిగనుంగొనెను - దుఃఖపడి - జననాథాభో
గములువిడచినేలనుబడకర్మంబనెను ॥ గురుకుమారుడాసుయోధనుగని

నికొంతదిగులుజెంది - క్రమ్మరను - నరపతిసెలవంది - శాత్రవుల - పరి
గమినిమరొంది - యుండిరిదే - బరిమార్చెదనసనశ్వత్థామకృపాచా
ర్యుండనెకంది ॥ నిదురాసక్తులజంపదలచుటకునీతిగాదుమాను - ముని
నవిన - కమరాత్ముడుతాను - పాండవులు - నిదురవోవగాను - గాంచి
ద్రౌ - పదేయులనదృష్టద్యుమ్నాదులబరిమార్చియుగురుసూను ॥ ఫరి
వధసంగతికౌరవనాథునకెరుగజెప్పవినెను - గురుసుతుర్ - మరిమరిపో
గడియును - స్వర్గమున - కరిగెకురుపతియును - యిట్టులా - నరపతిదు
ర్యోధనునిప్రాణములునరుగజూచిగురుసూను ॥ డుత్తరగర్భముచేరతు
ననిన కృష్ణుండాతనికనెను - వినుమునే - నుత్తరగర్భమును - బ్రోచెద
ను - పిత్తునాశనమును - జేయవని - యుత్తరగర్భమురక్షించెనుహరి
యుర్వీజనులుమెచ్చగను ॥ ద్రౌపతికుమారతతిహతంబునకు వాపోవగ
జూసి - పాండుసుతు - లాపగతునిడాసి - ద్రోణసుతు - నేపణగగజేసి -
విజయుం - డాపాపాత్మునిపయికోపంబుననతనిపరిభవముజేసి ॥ గు
రుతనయుండునిప్రాణముహరింపజొరకనువిజయుండు - ధర్మభూ - వరు
డుమాద్రిసుతుడు - ద్రోణసుతు - శిరోరత్నమపుడు - బాణమున - బెరి
కిదెచ్చిమణిద్రౌపతికిచ్చెనుభీమసేనుడపుడు ॥ వగపుమానుమనిదెల్పిన
ద్రౌపదివరమణిగనెనపుడు - మనంబున - వగపుమానెనపుడు - ధర్మ
జుకొ - సగగనుమణినపుడు - భక్తిపెం - పుగశిరంబునను ధరించికౌరవ
తగవుమానెనపుడు ॥ మనమునదృతరాష్ట్రుడుసుతదుఃఖార్ణవమున
మునుగుచును - యుండెనా - తనిప్రాప్తంబునను - పాండునం - దను
లుకుతుకమునను ॥ యుండెనని - యనుజనమేజయునకువైశంపాయ
నుడుదెల్పవినెను ॥ శాతుసమదభంగామంగళమిడెగమాధరణిసంగ -
భక్తనుత - పక్షిరాట్తురంగ - పుండరీ - కాక్షమోక్షగంగ - జనకరిపు -
శిక్షసారయమ్మనబ్రోల్పురజనరక్షమోహనాంగ -

శందద్వయ రుక్మవతీశకుల విలసిత గర్భక్రౌంచ పదవృత్తం. ౧

సారసనాభాసాధ్యన సారాసరసిజభవ షితసనకసవంద్యా ।
గౌరవినేత్రీశారవుకారా శరుణజలనిధి సుగరుడతురంగా । ధారణ

విద్యాదైత్యవధారాధరణికమలధవతనురుచినీలా। వారణరాజావైరి
ని వారావరదజననినిభవరపురవాసా ॥

గర్భప్రథమకందము

సారససాభాసాద్యన । సారాసరసిజభవపితసనకసవంద్యా ।
గౌరవినేత్రాకారవు । కారాకరుణజలనిధిసుగరుడతురంగా ॥

గర్భద్వితీయకందము.

ధారణవిద్యాదైత్యవ । ధారాధరణికమలధవతనురుచినీలా । వా
రణరాజావైరిని । వారావరదజననినిభవరపురవాసా ॥

గర్భరుక్మవతీవృత్తము.

సారసనాభాసాద్యనసారా । గౌరవినేత్రాకారవుకారా ।
ధారణవిద్యాదైత్యవధారా । వారణరాజావైరినివారా ॥

గర్భకమలవిలసితవృత్తము.

సరసిజభవపితసనకసవంద్యా।కరుణజలనిధిసుగరుడతురంగా।
ధరణికమలధవతనురుచినీలా । వరదజననినిభవరపురవాసా॥

గద్య ॥ ఇది శ్రీహరిచరణారవిందమకరందబిందాస్వాదనిందిందిరాయమా
న మానస కంమ్మవంశపయఃపారావార రాకా సుధాకర నాగిరేనికృ
ష్ణమనాయని తనూభవ తారాశశాంక శ్రీకంకౌరిమోహినీవిలాసద్వ
యనాటకాలంకార నిర్మాణ యశోదురంధర వెంకటకవీంద్ర ప్ర
ణీతంబైన శ్రీమహాభారతార్ణవలఘుబోధిని,

యుద్ధపంచకము

సంపూర్ణము.

శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు.

శ్రీభారతార్ణవలఘుబోధిని.

శాంతిత్రయ ప్రారంభము.

——:o:——

హిందూస్థానిమెట్టు - తోహర.

శ్రీకారుణ్యార్ణవశాశ్వితసరసిజభవనుతకామ - జనకలో - కాకారశ్రీను - న్దేవనర - పాకారిస్తోమ - చిత్తవిను - తేకోనారాయణ యంమనబ్రోల్టీనరక్షణభిరామ ॥ దేవా వైశంపాయనునితో జనమేజయుడిట్లనెను - హేమహా - న్భావాకుతకమును - జెలంగగ -నావల వినవలెను - దల్పుమన ॰ గా వైశంపాయనమునియిట్లనె కయ్యములోపలను ॥ పమునెనిమిదియక్షోహిణిల్సనుసిపరము జేరగాను - పోర్లితన-హృదాబ్జంబునాను - ధార్తరా - ష్ట్రిమఃఖించగాను - గనుంగొని-విదురుడనెనుకృతరాష్ట్రిమఃఖావేశంబేలనుమాను ॥ యౌవ్వనంబురూపంబుజీవితముద్రవ్యసంచయములు - నిల్వవని - యివ్వఘధనబుధులు-బంధువులు - చివ్వగూలదిగులు - జెందరిల -నివ్వగపేలనువలదనయంధుడువినివిమరునకనెబుధులు ॥ ప్రియాప్రియావస్తురాకపోకకుప్రీతిమఃఖములను - లేకని - శ్చయులైయెటువలెను - యుందురుదె - లియగబలుహ్మనెను - విమరుడా - సుయోధనునిజనకునకిట్లనెబుధసుజ్ఞానంబునను ॥ లోకమునిస్సారంబుజేసితమలోనవ్యాకులమును - పొరయరీ - లోకనడతలకును - లోవడిచి - కాకుజెందరిలను - మఃఖసుఖ - నేకముగాగాంచెదరుపండితులుమేదినిలోపలను ॥ సంసారముదుఃఖంబని విడచిరి సన్మార్గులుమునులు - శరీరము - మాంసరుధిరగుములు - భూపతివి-తంసానిత్యములు - నిల్వవని - హంసస్వరూపుగాంచిశాశ్వితానందము గందురుఘనులు ॥ మట్టిబొమ్మలాటీజగంబెవుడుపుట్టిగిట్టుచుండు - నీ

సుతుల్ - గిట్టిరనుచు మెందు - దుఃఖమంది - బెట్టుకోకయుండు - మానిసు
ల్ - పుట్టుటగిట్టుటకొరకని దుఃఖము బోవబల్కె వ్యాసుండు ॥ మానవ
నాథా పుత్రశోకమును మాని వేయుమనెను - యంధుడా - మానిబోధవి
నెను - దుఃఖమును - మానియు మానకను - యావిదురుని - తోనాగాం
ధారినికోడండ్రను దోట్కొనిరంమనెను ॥ పోలికలనికి గాంధారివధూ
తతిబిలచుక విదురుడును - రాగపుత్రులహతంబునకును - సుబలసు
త - విలపింపగగనెను - కృపుడువగ - వలదని గాంధారికి శోకంబును
బాయునటుల జెప్పగను॥ అనుజులతో గూడియు ధర్మసుతుండరుగుదెంచ
గాను - వ్యాకులం - బున శపింపబూను - సుబలజను - గనివ్యాసుడు
తాను - ధర్మజుం - డనఘుండజాతశత్రుని పై నీవలుకమానుమనగాను ॥
వాయుసుతుండన్యాయకృతంబున నాతనయుని గూల - జేసెనన - వాయు
సుతుడుచాల - భయంబున - డాయంజని మ్రొల - వినతుడై - యో
యంమా గాంధారి దేవి విను మూరుభంగము సుచాల ॥ ప్రతినబట్టి నీతన
యుని గూల్చితి ప్రతిజ్ఞపిడచినను - వృత్తమగు - క్షితిపతిధర్మమును - గా
దనుచు - మతిమంతులుధరనూ - జెప్పుదురు - సుతుదుఃఖమనకు వెతవ
లదని మారుతసుతామలంతటను॥ కుంతి మనుమలదుఃఖము ద్రొపదికి మా
దుఃఖమును - మానుమని - యంతయు జెప్పినను - వినకవారంతయు
వగవగను - జనార్దను - డెంత జెప్పినను సుబలరాజసుతసుంతైనా మా
నకను ॥ ప్రలాపించె గాంధారి సుయోధను కళేబరము గాంచి - దుశ్శా
సను - కళేబరము నెంచి - యభిమన్యు - కళేబరము గాంచి - మనంబున
తలచితలచి దుఃఖంచె సైంధవుని తనువు గాంచి గాంచి ॥ శరతల్పగతుం
డగు భీష్ముని గని మరిమరి దుఃఖంచెన్ - సౌబలుని - శరీరమును గాంచెన్ -
దుఃఖపడి - మురారి దెస గాంచెన్ - దిక్కులే - కరణ్యమున గూలెదవని
కృష్ణునియా గాంధారి శపించెన్ ॥ చిరునగవున గాంధారి శాపమును శ్రీ
కృష్ణుడు విన్నెను - సుబలసుత - వేరువనుచు జనెను - యంధుడా - వరధర్మ
జుకనెను - బవరమున - పరిగమీసమసీనవారెందరనిన పాండవాగ్రజుం
డనెను ॥ మెరుకపడ్డవారు త్తమజనములు డెబ్బదియారుకోట్లు - నిరు
వదివేల్ - దురమున దెగిరట్లు - ముక్కిడి మూ-కిరువదినాల్గువేలు - నుము
న్నా - టిరువండ్రను సమసియు సద్గతి నిర్జరపురి జనిరట్లు ॥ అని దెల్పియు

ధర్మనందనుండా సంజయవిదురులను-గాంచిసమ - సినభూపతులకు
ను - భరతకుల - జనితరాజులకును - మీరిపుడు - ఘనముగదహనక్రి
యలుసేయవలెననివారంతటను ॥ వారునుయోధనరాజశల్యముఖ్యా
సనులకువాసి - యగరుక - స్తూరినూనెవోసి - యగ్నిసం - స్కారంబు
నుజేసి - ధౌమ్యుసహా - సారశాంతిపౌష్టికాదిశ్రౌతస్మార్తకర్మలనుజే
సి ॥ కుంతిధర్మజునితో కర్ణుడునాకుమారుండుభాను - వరముచే-కాం
తియుతముగాను - గంటిమీ - కంతపెద్దగాను - యనినవిని-సంతసము
నకర్ణునకువరక్రియసల్పిదర్మసూను ॥ డభిమన్యుఘటోత్కచవిరాటు
లకునటువలెగావించి - కుంతిచి - త్రభానుప్రార్థించి - కర్ణుగనె -
నిభయంబునమించి - స్త్రీలకిక - వ్యభిచారరహస్యంబుదాగదనియమ
జుడుశపియించి ॥ మడిసినబాంధవులనుదలంచితాముదిలోశోకించి -
రాజునై - పుడమినిపాలించి - యుండక - లడవులకేతెంచి -యుందు
నన - వడముడికవ్వడినకులుండిట్లనెవగపేలన్వర్థియించి ॥ కలిమిచుట్ట
ములజేర్చునుకలిమియుచెలులనుఘటియించుఁ - శౌర్యుడని - కలిమిచె
ననిపించుఁ సుగుణుడని - పలువురజెప్పించుఁ - రాజులకు-కలిమిబలం
బులుగలిగియుండవలెకాననమునవసియించఁ ॥ తగదనిదెల్పినధర్మనం
దనుడువగపుమానడాయెఁ - ద్రుపదసుత - మగసితోనిట్లనియెఁ-రణం
బున - పగతుగూలిపోయెఁ - ప్రాణపతి - వగపేటికిశాత్రవహతంబున
కువసుధనేలుమనియెఁ ॥ తరుణిమాటవినిసపరివారముగనరుగుదెంచి
యూను - సకలభూ - వరసంఘముతోను - శుభవా - సరమునయమ
సూను - డరిభయం - కరులనుజులసంతసమునసింహాసనంబుననుతా
ను ॥ అంతటధర్మజుడాకరిపురపట్టాభిషిక్తుడయ్యెఁ - ద్రౌపదీ-కాంత్త
యుతుండయ్యెఁ - తంములకు - సంతోషంబయ్యెఁ _ధర్మసుతు-మం
తనమునశ్రీకృష్ణునిదలచుచుమహిపాలుండయ్యెఁ ॥ యొకనాడాభీ
ష్మునిపాలికిజనియుధిష్టరుండడిగెఁ- పూర్వజన్మకర్మమెటుతొలగుఁ-
దుష్కృతము - సుకృతంబెటుగలుగుఁ - దెల్పుమన - సకలధర్మనిర
తునకుభీష్ముడాసరణిదెల్పదొణగెఁ ॥ ప్రోత్సాహబలంబునులేకనుమ
దికుత్సాహంబివదూ - క్షేమసం-వత్సరసుఖమివదూ - కర్మమే-వా
త్సల్యానుజనదూ - రాజులకు - మత్సరమునమర్మాగ్గులజంపకమహిసు

కృతంబలవడదూ ॥పరమపదముప్రాప్తించెతెరగికనెరుకపరతువిను
ము - ప్రపంచం - బరుగచూపుగనుము - నిల్చునదె - పరిపూర్ణంబ
నుము - బాహ్యానుది - పరాత్పరుండక్షరాక్షరంబులగురుతుదెలియగ
నుము ॥ సంసారమునంమండియునంటకిచరించగావలెను -జలంబున-
హంసరూపువలెను - జీవతతి - హింసమానవలెను - మనంబున - హం
సోహంబణగేచోటెదోనరయుచుండవలెను ॥ యీతడుబీజుడుదేహ
డింద్రియుడువీతమానసుండు - జీవుడని - నీతిబలుకుచుండు - వేదముల-
చేతకర్మమెండు - నిగుణాణుం - డాతనికిపిలేవనిశృత్యర్థంబమరజెప్పుచుం
డు ॥ యుక్తిలేనివారలకీవిద్యనుయొసంగవలదనెను - వసిష్టుడి - యు
క్తిజనకునకును - జెల్పవిని - ముక్తిదారిగనెను - గానవుది - భక్తి
యుక్తిగలవారికివ్వమనిపాండవాగ్రజునకనెను ॥ గంగాస్నానముజను
లకల్మషముభంగపరచువినుము - నాకము - పొంగజేయునిజము - శౌరి
పద - సంగతమహాఫలము - గల్గుశ్రీ - గంగాప్రభావమును వర్ణింపను
ఘనులకైనదుర్లభము ॥ అన్నదానమునుసేయవలయుతా నెన్నిభంగు
లాను - జ్ఞానులను - సన్నుతించవలెను - దీనులైన - మన్ననొందవలెను-
ధరణీసుర - కన్నెలయెడమాతృభావమునతాగాంచుచుండవలెను ॥ క
ల్లుదాగ్రివుటయునిల్లుగాల్చుటయుకొన్నపాపములను - పొందువా - డె
ల్లలోకములను - మాటవడి - గిల్లమూటవలెను - కరతమును - కల్లలాడు
వారికెగర్హితులకుకాలునిపురినిజమనెను ॥ సుజ్ఞానులకేకాకమోక్షమిల
ప్రజ్ఞాళికిలేదు - ముక్తిగురు - సంజ్ఞలేకరాదు - యీశ్వరా - నుజ్ఞలే
క కాదు -సృష్టికల - విజ్ఞానంబునమాయజగస్సృష్టివిడుపకసద్గతిలేదు॥
పార్వతిశివునిగనుంగొనినాథాపరధర్మములను - దెల్పుమన -పార్వతి
కిట్లనెను - గిరిసుతా - సర్వముదెల్పెదను - వినుమునే - సర్వజ్ఞుడనా
యందుప్రపంచముసమసిపుట్టుననెను ॥ భక్తజనులకునుముక్తియొసం
గదభవానివినుమనెను - సతికిపతి - భక్తిముఖ్యమనెను - ధర్మయుత -
ముక్తిగోరవలెను - మానవులు వ్యక్తిగలిగివిద్వాంసులయెడసద్భ
క్తినిలుపవలెను ॥ విష్ణునామమునువినినపఠించినయిహపరసౌఖ్యమును
గల్గుశ్రీ - కృష్ణునిమహిమలను - గన్గెనిల - కృష్ణమాయలనెను -భూ
తములు - కృష్ణలీలలీజగత్సర్వమునువిష్ణుమయంబనెను ॥ మహాదేవునిమ

హాత్మ్యంబు దెల్పుమన మాధవుడిట్లనెను - ధర్మజా - యిహపరంబులకును - పరమగురు - మహిమం బేమనను - భక్తులకు - మహానుభావుండని శ్రీకృష్ణుడు శివమహిమ జెప్పెనంతటను ॥ ధర్మరాజునకు సకలధర్మములు నిర్మలముగ జెప్పి - నదీసుతు - మర్మములను విప్పి - రాజకృత - ధర్మముల ను జెప్పి - శుభాశుభ - కర్మములేలాగున జనించునన కాలసూనునకు వాప్పి ॥ శుభాశుభంబులు పూర్వజన్మకృత పుణ్యపాపములను - గల్గునని - శుభకాలంబునను - నదీసుతు - డుభయులముందటను - పరాత్పరు - డిభరాడ్వరదుని యనుజ్ఞగొని తనువిడచి పరముజనెను ॥ పరలోకగతుండైన భీష్మునకు పాండురాజసుతులు - చందనా - గరుదారుచయములు - దెచ్చి భూ - సురవరమంత్రములు - సెలంగగ - వరధర్మజుడగ్నిసంస్కారమును గరపిన గనిమదిదిగులు ॥ జెందిన గంగాదేవిదుఃఖమును మందరగిరిధరుడు - మాన్పినీ - నందనుడు సుగతుడు - భీష్ముడు పు - రందరపురికవుడు - జనియెనా - నందముగ నిజనమేజయునకు వైశంపాయనుడనెనపుడు ॥ హస్తిరాడ్వరదమంగళమి దెభవనిస్తరకమలాక్ష - సకలజగ - వస్తువిశద్రక్ష - కృపామయ - హస్తమానిపక్ష - ప్రశస్తా - స్వస్తిప్రదయం మనబోల్పురసుజనస్తుత శ్రీవత్స ॥

మత్తేభకంద గర్భితసీసము.

వికరపద్మాధిపవిశ్వసద్విలసిత । కారుణ్యమందార కాముకారి । సుకరిపాలాబ్జజసూన బాణజనక । గాంగేయచేలానఘాజనాప్త । బవరభీమాసుర బాహుగర్వితహర । వైకుంఠనారాయణా ముకుంద । యమరరాజార్చితయం మ్మబోల్పురవిధు । మానింద్రసంసేవ్యమాఘనాంగ ॥ గరుడగమనా ర్తరక్షణపరమపురుష । సత్యచరిత భక్తవరద నగరకృప । భవహృతబలసోదర సారకవిజననుత । సదమలగుణచయ హృదయచరణకమల ॥

గర్భమత్తేభము.

కరపద్మాధిపవిశ్వసద్విలసితా కారుణ్యమందారకా । కరిపాబ్జజసూనబాణజనకా గాంగేయచేలానఘా । వరభీమాసురబాహుగర్వితహరా వైకుంఠనారాయణా । మరరాజార్చితయం మబోల్పురవిధూ మానింద్రసంసేవ్యమా ॥

గర్భకందము.

గరుడగమనా ర్తరక్షణ । పరమపురుషసత్యచరిత భక్తవరద
సా । గరకృపభవహృతబలసో । దరసారాకవిజననుతసదమలగుణ
చయా ॥

గద్య ॥ ఇది శ్రీహరి చరణారవింద మకరంద బిందాస్వాదనిందిందిరాయమా
న మానస కౌండిన్యవంశపయః పారావార రాకా సుధాకర నాగి సేనికృ
ష్ణమనాయని తనూభవ తారాశశాంక శ్రీకంఠ గౌరిమామహిసీ లాసద్వ
యనాటకాలంకార నిర్మాణ యశోధురంధర వెంకటకవీంద్ర ప్ర
ణీతంబైన శ్రీమహా భారతార్ణవలఘుబోధిని.

శాం తి త్ర య ము,

సం పూ ర్ణ ము.

శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు.

భారతార్ణవలఘుబోధిని.

అశ్వమేధపంచకము ప్రారంభము.

———:0:———

హిందూస్తాని మెట్టు - తోహార.

శ్రీవిలసత్కరుణాంతరంగసురుషీహృదాబ్జభృంగ - జగన్నుత- దేవఖగతురంగ - సాధుస - ద్భావమంగళాంగ, త్రివిక్రమ - దేవకీనం దనదనుజభంగజననిభప్రరశ్రీసంగ ॥ దేవా వైశంపాయనమునిజనమే జయునకుదాను - జెప్పెని - ట్లావనిపతితోను - వినుమునీ - కావలకథనే ను - దెల్పెచేసు - భూవల్లభతరుసంచయములసురభూరుహమోయన గాను ॥ ధర్మజుసాత్యవతేయునకనెనుపితామహకర్ణులను - జంప్పి నా - కర్మంబెటుజనును - దెల్పుమన - నిర్మలాత్ముడనెను - నీకుదు - ష్కర్మశంకగలిగినయాగమునసుధర్మమునతొలగునెనెను ॥వాసిగాశ్వ మేధంబుసేయుమనవగపుమానకాను ॥ బంధుజన - నాశనముకుతాను- ధర్మజుడు - గాసిజెందగాను - కృష్ణుడనె - నిశతృజయంబెమోక్షంబిది నిజమజ్ఞానముమూను ॥ చచ్చినవారలకేడ్చినతిరుగావచ్చెదరేవారు - ది గులువడి - తెచ్చెదరేమీరు - రాజ్యము - స్వేచ్ఛలవిడిధారు - ణీసుర - ల్మె చ్చగపరిపాలించుమనినవినివచ్చికాలునికుమారు ॥డతిసంతసమునబుధా నుజ్ఞశోభితుడయ్యెనుతాను ॥ ధర్మపా - లితమునుండగాను - క్రీడియ- చ్యుతునగనగొనితాను - దేవనా - మతితత్వజ్ఞానంబుదెల్పుమనమాధ వుండునరుతోను ॥ యితిహాసంబొక్కటిగలదది వినువినయమానసము ను - గలిగియొక - క్షితిసురవరుధరను - యొక్కసుచ - రితసిద్ధునిగనె ను - శిష్యుడై - యతిభక్తితోతన్నాశ్రయించగనుయాసిద్ధుండిట్లనెను॥ మానసశారీరంబులేకమైమంచిచేతలురెండు - ధరాస్థలి - బూనిజే

యుపుండు - కామగుణ - కాననమునమెండు - చరించుచు - నానాశే
ష్మాదిరోగాబ్ధిలోనలసటబడుచుండు ॥ అశుభాశుభములనైనకర్మఫల
మనుభవింపవలెను - త్రిమూర్తుల - వశముగామవిడను - నరుచేతు-ర్దశ
లపొందవలెను - భక్తియుత - పశుపతిచరణారవిందములపైభక్తినిలు
పవలెను ॥ యోనయశుక్లశోణితములు రెండును వెలదిగర్భమునను - పిం
డమై - య్యునుతొంమిదినెలను - శిశువుతా - జననంబొధరను - తొల్లిక
ర్మనుభవమునవర్తించుపరమపదమార్గము దెలియకను ॥ నరులుపుట్టి
గిట్టుచునీలాగునపరమధర్మములను - యెరుంగక - దురవస్తలధరను -
పొందుస - ద్గురువరునెరుగకను - నేనిపుడు - జరామరణములుజెందనిమా
ర్గం బెరుకపరతు ననెను ॥ నిరాకార నిబిడీనిరంధ్రనాద పరము దెలి
యుమనెను - యెరుకచే - గురుతెరుంగుమనెను - తన్నుతా - నంశి
యుండుమనెను - వినుమనిన - పరవస్తువగనిశిష్యుడరుగగురుడదృశ్యు
డైజనెను ॥ అనిశ్రీకృష్ణుండీపరమరహస్యముకవ్వడితోను - జెప్పెము-
న్నునిమిషులకునేను - దెలియబలి - కినరహస్యంబనెను - క్రీడివిను - మన
ఘూనాలవజాతులకిదియెమంచిముక్తియనెను - కృష్ణసనాటెలుపని
కవ్వడిశ్రీకృష్ణునకిట్లనెను - కొందరిల - విష్ణుశంకరులను - వేరుగా - ధ్యే
ష్టంబేమనెను - శౌరివిని - విష్ణుబ్రహ్మరుద్రాదులనెప్పుడు వేరుశాయత
గదనెను ॥ మృతజాతపరిక్షితునిలబ్ధజీవితుజేసినహరిని - మహాత్ములం-
మతిసవాసఘనుని - కేసవుని - సతిరుక్మిణిధవుని - వాసుతుని - బ్రతికిం
చితివనెను తరకృష్ణునిబ్రస్తుతించెనెమ్మదిని ॥యివ్వసుధనుభవనాశనము
నకైవినయభావమునను - ధర్మజుడు - కవ్వడికృష్ణులను - గనుంగొని -
దవ్వననిట్లనెను - మనమికను - మువ్వేల్పులకానందముగనుయాగమును
సేయవలెను ॥ అనియజ్ఞాశ్వంబువెంటకిరీటిననుపగనరిగియును - సి
ద్ధుభూ - జనపతులడ్డమును - రాగవా - రినిజయించిధరను-ప్రదక్షిణ-
మునసుద్ధిరిగియును రాగబభ్రువాహనుండుతనపురమునను ॥ తురగంబు
నకజనునకునెదురుగనరుగుదెంచిడాసి - జనకుడని - యెరుకలేకవా
ఫి - శరంబుల - నిరుమూడునుదూసి - పార్థునపై - శరవర్షముగు
రిపించెశూరుడై యురుగైమువులేసి ॥ అతులశూరుడాబభ్రువాహ
నుచేక్షితినిసవ్యసాచి ॥ మూర్ఛవడ - నతనిగనివులూచి - చిత్రాంగద-

సతులిర్వురుజూచి - నాథుడని - సతిసంజీవనిమణిచేపాథుఁడని బ్రతికిం
చెనులూచి ॥ సకలరాజులనుజయించిపాథుఁడుమఖాశ్వంబుతోను -
హస్తిపుర - ముకువడిరాగాను - ధర్మజుడు - ప్రకటితంబుగాను - సకల
జను - లకుసంతోషకరంబుగాశ్వమేధంబుజేసియమసూను ॥ దతిభక్తి
తోధృతరాష్ట్రునకునుకాంధారికిప్రియమునను - యనుదినం - బతుల
భోగములను - జేయుచు - న్నతరిసుఖంబులను - పొందుచును - ధృత
రాష్ట్రుడుధర్మజునిగనుంగొని యతనితోనిట్లనెను ॥ సుతులుసమర
మునపోరినీల్గిసద్గతికిపోయినారు - కృష్ణునను -మతిదప్పనివారు - మీరు
సు - వ్రతముజెసనారు - నాదుసం -మ్మతికిహితంబుగ గాంధారిదినఁ
న్నడవికంపవలెమీరు ॥ అనినవినియుధర్మజుడంధునకనెనడవికేనిన్నిపు
డు - బోవుమన - మనసొర్వదువినుడు - నివెమా - జననిజనకులిపుడు-
మీమనం - బనతాపముమానగశిశూ్రిషతమొనరింతననపుడు ॥ వి
నిధృతరాష్ట్రుడుతపముసల్పవనమునకుజేరవలెను - యనియుతా -నును
గాంధారియును - జేరిరట - వనప్రదేశమును - బోవలవ - దనిజేప్పిన
వినకసూకుంతిసొదాన్మునుజనెవనమునను ॥ విదురుడుయోగంబునశ
రీరమునువిడచిధర్మసుతుని -తనువుసొ - చ్చెదరుగానుధరణి - సుజ
నుడా - విదురుచిత్రముగని - ధర్మజుడు -తదనంతరమునవిదురుతనువ
నలదహనమొనర్చెనుగతుని ॥ వనమునదృతరాష్ట్రాదులనిర్యాణము
నారదమౌని - వరుడుజె - ప్పనదుఃఖముబూని - ధర్మజుడు - జని
వారికిమౌని - తంబుగవి - పినమునసంధునకతనిసతికిగొంతికిపరకర్మ
లుబూని ॥ జేసిధర్మజుడుద్వాదశదినమునభూసురోత్తములకు - దాన
ములు - జేసిగజపురముకు - వచ్చెసిం - హాసనరత్నముకు - ధర్మజు
డు - వాసిగముప్పదినై దేండ్లునుభూవలయమేలేప్రజకు ॥ సంతసమున
నిట్లుండగనచ్చటసర్వయాదవులకు - నాశనము - జెంతనుజేరుటకు -
ద్వారకా - ద్యాంతంమునుగుటకు - ద్వారకలో - వింతమహాత్ప్యా
తంబులనేకముహెచ్చెనుయదువులకు॥ మునిశాపలబునసాంబునికడువు
నముసలముజనియించెఁ - యొకరికొక - రునుపోరుటహెచ్చెఁ-య
దువులను - జనులెల్లనశించెఁ - హలాయుధు - డునుశరీరమునువిడ
చియనంతునితనునందుగలసెఁ ॥ పాకటముగకాననమునకృష్ణుడు

పవ్వళించెనొకడు - పేటకా - డాకృషునియపుడు - వృగంబన్ని - చే
కొనిశరమపుడు - వేయగా - శ్రీకృష్ణుడుశౌరీ ముపిడిచియు జేరెపర
మపదమపుడు ॥ కలయవనంబునరామకృష్ణులనుకడువడివెతకుచును -
రామకృ - ష్ణులశరీరములను - క్రీడిగని - విలపించియునతను-రాకమకృ-
ష్ణులకునగ్నిసంస్కారముగరపెనుయుత్తమకర్మలను ॥ యాదవపు
రమునకొచ్చిపదార్వేల్యంగనాగణులను - రామదా - మోదరుదా
రలను - సకలమగు - యాదవజనములను - వెంటగొని - యాధనుంజ
యుడువెడలిచనియెనినడపుడుపూర్వనగమునను ॥ సారారుణకాంతు
లతోబొడమెనాసమయకాలమునను - పొంగిపూం - కారనినదముల
ను - సరిత్పతి - ద్వారకాపురమును - ముంపగ - భూరిజనులుగని
రధ్భుతసరపూర్ణోర్ణవంబునంతటను ॥ పంచవడంమునపాల్గుణుండు
విడియించినవనితలను - ధనంబును - గాంచిబోయకలను- జేసిదొంగ-
లించుకవెళ్లగను - యాదవ - మించుబోణులనుకురుక్షేత్రమునకుమె
ల్లగగొనిచనెను ॥ ఆవిజయుడు బలరామకృష్ణనిర్యాణమునిజము
గను - జెల్పవిని - భావములోపలను - మఃఖపడి - కేవలభక్తిగను-రుక్మి
ణీ - దేవిమొదలగుసతులువహ్నిప్రవేశంబైరంతటను ॥ నరుడచ్యుతరా
మాదులసంగతినజాతశత్రునకు - జెప్పవిని - కరిపురపాలనకు - తగ
యుధి - ష్ఠిరుడుపరిక్షితుకు - కురుభూ-నరపతియధికారంబునొసంగిరి
యాపరిక్షితునకు ॥ శుభము గలుగ దీవించిపాండుసుతు లిభపు
రంబుబాసి - పోవనొ - కర్ - భైరవముజూసి - వారివెను - కభిచరము
గడాసి - రాగవా - రుభయులువెడలిరివనమార్గంబున యోగమాన
సముజేసి ॥ ద్రుపదపుత్రిసహదేవుడునకులుండునరుండసుధరను- ప్రా
ణమెడ - లిపడగగనుగొనెను - పవనసుతు - డపుడన్నతోనెను - ధ
ర్మజా - ద్రుపదజసహదేవుడునకులుడునరుడిపుడుబడుటకేమనెను ॥ అ
నినధర్మజుడువినిభీమునితోనప్పుడిట్టులనెను- ద్రౌపది -మనమునరుదె
సను - పక్షపా - తినిదాననుబడెను - సహదేవుడు - తనకంటెప్రా
జ్ఞుండులేడనుచుదలచుదానబడెను ॥ చక్కదనంబున తనకంటెవ్వ
రుమిక్కిలిలేరనుచు - నకులుడే - నెక్కువనుచుదలచు - దానబడె -
నక్కరుతతిగెలచు - వాడనే - నొక్కదినంబనిప్రతినభంగమునక్క

వ్వడిబడెననుచు॥ వినబలిక నవినివడముడియనుబడగనుగాసిధర్మజుడు -
వానికొక - టినిజెప్పకనతడు - పోవగా - ననిమిషపతియపుడు-రథం
బును- గొనిధర్మజు నెమరొచ్చియరదమెక్కమనినవినిధర్మజుడు ॥ తో
డంబుట్టువులందరుబడెనాతోడనురావింపు - ద్రౌపదిని - గూడారా
వింపు - వారునన్ - గూడుటగాపింపు - గానినపని - నేడుస్వర్గమునజే
రిరిద్రౌపదినీతంములునాలింపు ॥ మనినబిడౌజునకిట్లనెధర్మకుమాగు
డాశ్రయించెన్ - కుక్కనా - వెనుకనుచనుదెంచెన్ - రావలయు- న
నయింద్రుడుగాంచెన్ - ధర్మజా - మనుజభావమునుకుక్కలకిలనే
మాటిక-గలుగుమదినెంచక॥కుక్కలకునునాకంబుదొరకుటదియెక్కడి
మాటనెను - నీవురథ - మెక్కుమనినపినెను - ధర్మజుడు - కుక్కవిడు
వననెను - ధర్మడా - చక్కనిధర్మంబునకుమెచ్చి యాకుక్కరూపువి
డచియును ॥ ధర్మనందనానీసమానులీధరణిలోనలేరు - నీవుసద్ధర్మసు
గుణసారు - డవునీ - ధర్మకథలుధారు - ణిస్తులిన్ - నిర్మలముగపూ
జ్యంబవ్వననితాధర్మనందనునిచారు ॥ యిందంబుననిడకొనియింద్రా
-దులునభినందింపుచు - స్వర్గమున - కరిగికుతుకముననా -ధర్మజుడు-
పరమసుఖంబులను-పొందిసోదరాదిసర్వులగాంచినసిమిషత్వంబుజెం
దెననిధరనూ॥జనమేజయునకువైశంపాయనమునివరుడీకథను-జెప్పిన
ని - యునీచరితములను - సజ్జనుల - కునానందముగను - కంమకుల- జు
నికృష్ణనునాయునికుపారుడనఘుడవేంకటనాముడను ॥భారతార్ణవం
బిదులకివిజనభారమనుచుదెలసి - శౌరికృప - సారబలముజేసి - నాడ
సిది - కూరిమితోవ్రాసి - పఠించిన - వారికాయురారోగ్యములొసం
గువనజాక్షుడుకృపజూసి॥ అందముగనుయీకృతిశ్రీహరిపేరందముగ
నువెలయు - దివాకర - చందరులీకలియు - గమునసిం - పొందజేయవ
లయు - జనులకా - నందమన్మధాబ్దసహాశుక్లద్వాదియాదిగావనిన్ వె
లయు ॥ శ్రీసతినాథామంగళమిదెయాశ్రితమనుజోల్లాస - మాయకృ
త - భాసవశవిలాస -కల్పితా - శేషజగత్పోష - సాధుస - ద్దాసవ
రదకేశవధారుణివరతల్లైనబోల్పురవాసా ॥

కల్పిత కల్పవల్లి భాస్కర విలసిత వృత్తము.

సారసభవనుతసద్గుణసారా । సారసనయనవిజలనిధిశూరా ।

దారుణరిపుమురదైత్యవధారా । ధారుణిసుకమలధవభవదూరా । గౌ
రవిబుధభవమకారవుకారా । కారణవరవిధిఖలజనఘోరా । భూరిద
యజననిబోల్బురభూరా । భూరుహసురతరుపురుషవుదారా ॥

గర్భ ప్రథమ కందము.

సారసభవనుతసద్గుణ । సారా సారసనయనవిజలనిధిశూరా ।
దారుణరిపుమురిదైత్యవ । ధారాధారుణిసుకమలధవభవదూరా॥

గర్భ ద్వితీయ కందము.

గౌరవిబుధభవమకారవు । కారా కారణవరవిధిఖలజనఘోరా ।
భూరదయజననిబోల్బుర । భూరాభూరుహసురతరుపురుషవుదారా॥

గర్భి ద్విపద.

సారసభవనుత - సద్గుణసారా - సారసనయనవిజలనిధిశూ
ర - దారుణరిపుముర - దైత్యవధారా - ధారుణిసుకమలదవభవదూ
రా - గౌరవిబుధమ - కారవుకారా - కారణవరవిధిఖలజనఘోరా-
భూరిదయజనని - బోల్బురభూరా -భూరుహసురనుతపురుషవుదార-

లాలి పాట.

సారసభవనుత - సద్గుణసారా - సారసనయనవి - జలనిధిశూ
రా - దారుణరిపుమురి - దైత్యవధారా - ధారుణిసుకమల-ధవభవ
దూరా ॥లాలి॥ గౌరవిబుధభవమ - కారవుకారా - కారణవరవిధి-ఖల
జనఘోరా - భూరిదయజనని - బోల్బురభూరా - భూరుహసురతరు-
పురుషవుదారా ॥లాలి॥

అర్థచంద్రికలు.

సారసభవనుతసద్గుణసారుఁ । సారసనయనవిజలనిధిశూరుఁ ।
ధారుణరిపుమురదైత్యవధారుఁ । ధారుణిసుకమలదైత్యవధారుఁ ।
గౌరవిబుధభవమకారవుకారుఁ । కారణవరవిధిఖలజనఘోరుఁ । భూరి
దయజననిబోల్బురభూరుఁ । భూరుహసురతరుపురుషవుదారుఁ ॥

పెండ్లిపాట ॥ లక్ష్మీకల్యాణవైభావము.

సారసభవనుత - సద్గుణసారా - సారసనయనవి - జలనిధిశూ
రా - దారుణరిపుముర - దైత్యవధారా - ధారుణిసుకమలధవభదూవ

రా ॥లక్ష్మీకల్యా॥ గౌరవిబుధవమ - కారవుకారా - కారణవరవిధి-ఖలజనఘోరా - భూరిదయజనని । బోధిల్పురభూరా । భూరుహాసురత రుపురుషవుదారా ॥లక్ష్మీకల్యా॥

శ్రీ చ వ క ము.

సారసభవసుతసద్గుణ । సారాసారసనయనవి । దారుణరిపుముర దైత్యవ । ధారాధారుణిసుకమల - గౌరవిబుధవమకారవు - కారా కారణవరవిధి । భూరిదయజననిబోధిల్పురభూరాభూరుహాసురతరు ॥

సు వ్వా ల పా ట.

సారసభవనుత - సద్గుణసారా - సారసనయనవిజలనిధిశూరా । దారుణరిపుమురదైత్యవధారా । ధారుణిసుకమలధవభవదూరా ॥సువ్విసువ్వాలే॥ గౌరవిబుధవమ । కారవుకారా । కారణవరవిధి ఖలజనఘోరా । భూరిదయజనని।బోధిల్పురభూరా। భూరుహాసురతరు పురుషవుదారా ॥సువ్విసువ్వాలే॥

గద్యము. ఇది శ్రీహరిచరణారవింద మకరంద బిందాస్వాద నందిందిరాయమాన మానస కమ్మవంశపయః పారావార రాకా సుధాకర నాగినేనికృష్ణమనాయని తనూభవ తారాశశాంక శ్రీకంఠశౌరిమోహనవిలాసద్వయనాటకాలంకార నిర్మాణ యశోధురంధర వెంకటకవీంద్ర ప్రణీతంబైన శ్రీమహాభారతార్ణవలఘుబోధిని,

అశ్వమేధ సంచికము,

సంపూర్ణము.